ఆంధ్రభూమి

# సినిమా పత్రిక




20. 3. 1982

వెల రూ. 1-25



న్, జయసుధ 'జగ్గు'



చిరంజీవి
'విప్లవ సింహం'



శోభన్, రాధ 'ప్రేమమూర్తులు'


ఆల్ మైటీ ఫిలింస్ సమర్పించు
సునీతా పిక్చర్స్ వారి
కన్నెబలి
వస్తూంది!
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కృష్ణకుమార్
సంగీతం: చక్రవర్తి
నిర్మాత: గోపాల్

## బ్రహ్మచారి జూద గృహం

తిరిగి నేను ఎంచక్కా బ్రహ్మచారి జీవితాన్ని గడపటం నేర్చుకుంటున్నాను' అని అంటున్నాడు నలభై ఎనిమిదేళ్ళు పైబడ్డ 'ఓమర్ షరీఫ్' చిత్ర రంగంలో ప్రవేశించిన మొదట్లో అమ్మాయిల ప్రేమాభిమానాలూ, అనురాగాలూ పొందాలని శతప్రయత్నం చేసేడు పాపం. ఒకనాటి 'ఫన్నీగర్ల్' చిత్రంలో తన సరసన నాయికగా నటించిన ప్రముఖ



గాయనీ, నటి 'బార్బరా స్ట్రైయిసాండ్' పై ప్రేమవల విసరడం కోసం 'జాన్ పీటర్స్' అనే మరో తారనించి దూరమైపోయేడు.

ఓమర్ షరీఫ్ ....'తను నటించిన చాలా చిత్రాల్లో తనకి సరసన కథానాయిక పాత్ర వుండేది కాదు. కథానాయిక పాత్ర వుందీ అనుకుంటే అది ట్రాజడీ ప్రేమతో ముగిసేది. 'డాకర్ జివాగో'.

'ఫన్నీగర్ల్'ల లాగా!' అని అప్పుడప్పుడూ బాధపడుతుంటాడు గత ప్రేమ జీవితం మర్చిపోవడం కోసం 'నార్మాండీ' తీరంలో హాయిగా తన సొంత కాసినో' (జూదగృహాన్ని) ని బ్రహ్మచారిగా నడుపుకుంటున్నాడు. ❋


బాపు రమణీయ రూపకల్పన

స్క్రిప్ట్ ఆర్ట్స్ ఉగాది కార్డులు

SA-SUC/82-6



### వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| బాపు సెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపు డబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు. | 8-00 |
| ఉగాది సెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

### డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| బాపు సెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాది సెట్ 132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002





# బొంబే డయింగ్

ప్రత్యేకింపబడిన షోరూమ్

# శారద

240, గాంధీ రోడ్, తిరుపతి
ఫోన్ : 2102


anniversary
anniversary
anniversary
anniversary
anniversary
anniversary
anniversary
anniversary
anniversary
anniversary

సూటింగ్స్, షర్టింగ్స్,
సారీస్ ఫర్నిషింగ్స్,
బెడ్‌షీట్స్, టవల్స్ మరియు
డ్రెస్‌మెటీరియల్స్.

## ప్రథమ వార్షికోత్సవ బంపర్ ఆఫరు

26-2-1982 నుండి
25-5-1982 వరకు

ప్రతి రు. 100/-
కొనుగోలుపై
ఒక గిఫ్ట్ కూపను
ఉచితం!




ME/BD/S/82-2

ఆంధ్రభూమి
# సినిమా పత్రిక

సంపుటి 1 20-3-1982 సంచిక 13

ఎడిటర్
పబ్లిషర్
టి. చంద్రశేఖరరెడ్డి

❋

డెప్యూటీ ఎడిటర్
సి. కనకాంబరరాజు

❋

చీఫ్ రిపోర్టర్
మోహన్ కుమార్

అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
పి. శేషగిరిరావు

సర్క్యులేషన్ మేనేజర్
ఎ. వి. యల్. నరసింహారావు

ఆంధ్రభూమి
సినిమా పత్రిక
పోస్టు ద్వారా
సంవత్సర చందా రు. 67.00
ఆరు నెలలకు రు. 33.80.

అడ్రసు
36, సరోజినిదేవి రోడ్డు
సికిందరాబాదు 500 003
ఫోన్ : 76346

మద్రాసు ఆఫీసు
46, హబిబుల్లారోడ్డు
టి. నగర్, మద్రాసు 600017

విజయవాడ ఆఫీసు
28_6_2 కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
విజయవాడ 520002
ఫోన్ : 63585

## రెండో తరం !

ఒకప్పుడు సినిమా పరిశ్రమను అంటరాని పరిశ్రమగా భావించి ఈ రంగంలో ప్రవేశించడానికే వెనకాడుతూ వుండేవారు.

ఇప్పుడలా కాదు, అవకాశం దొరికితే చాలు ఉన్నత కుటుంబాల నుంచి కూడా ఈ పరిశ్రమలో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఇది ఎంతయినా హర్షించదగ్గ విషయం.

ప్రేక్షకులకు సినిమాలపై వ్యామోహం పెరుగుతున్న కొద్దీ పరిశ్రమ ఇంతలంతలుగా అభివృద్ధి చెందడం స్పష్టంగా కనిపిస్తున్నది.

సినిమా పరిశ్రమలో నటీ నటుల రెండోతరం 'ఉద్యమం' ఇప్పుడిప్పుడే ఆరంభమైంది. సునీల్ దత్, రాజేంద్రకుమార్, దేవానంద్, ధర్మేంద్ర మొదలైన వారందరూ తమ సంతానాన్ని హీరోలుగా పరిచయంచేసి తమ వారసత్వం నిలుపుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు

నిజం చెప్పాలంటే ఈ ప్రయత్నం కొత్తగా ఆరంభమైందేమీ కాదు రాజ్‌కపూర్ ఎప్పుడో దారి చూపించారు. పైన చెప్పిన వారందరికంటే ముందుగా మన ఎన్టీ రామారావు కూడా తమ కుమారులను నటులుగా పరిచయం చెయ్యడం అందరికీ తెలిసిన విషయమే.

సినిమా పరిశ్రమలో కూడా వారసత్వం పోకడలు శుభ సూచకమే అయినప్పటికీ పరిశ్రమ ఆరోగ్యం దృష్ట్యా టేలెంటు దృష్ట్యా అంత ఆరోగ్యకరం కాదేమో అనిపిస్తుంది.

సినిమా తారలు వారి పిల్లల్ని సినిమాల్లో దింపడం చాలా తేలిక, తల్లిదండ్రుల్ని బట్టి అనతి కాలంలోనే వారి పాపులారిటీ కూడా పెరుగుతుంది. టాలెంటు తర్వాత దానికదే వస్తుంది

నిజంగా టాలెంటు వున్న వాళ్ళ గురించి విమర్శించడం తగదు గాని, దేశంలో ఎంతోమంది కళాకారులు అవకాశం కోసం కనిపెట్టుకు కూర్చున్నారు. ఈ టాలెంటుని కాదని కేవలం డబ్బు, గ్లామర్‌తో చలన చిత్రాల్లో ప్రవేశించడం పరిశ్రమకు లాభదాయకం కాదు.

టి. చంద్రశేఖరరెడ్డి

# ఈ వారం విశేషాలు

ముఖచిత్రం : అక్కినేని, జయసుధ 'గోపాలకృష్ణుడు'

బాక్ కవర్ : ముచ్చెర్ల అరుణ






✱ స్విమ్మింగ్ డ్రస్‌లో నటించడం తప్పు కాదు —సరిత ఫ్లాష్‌బాక్ 12

✱ క్వాలిటీ లేని నేటి చిత్ర నిర్మాణం —దుక్కిపాటి మధుసూదనరావు 20





✱ తెలుగువాళ్ళు దూరంచేసుకున్న హిందీ ప్రేక్షకుల అభిమాన తార —తాళ్ళూరి రామేశ్వరి 15

✱ 'విప్లవ శంఖం' కోసం ఆమరణ నిరాహారదీక్ష—మాదాల రంగారావు 39

✱ బొంబాయి సినిమా 10

✱ కనుక్కోండి చూద్దాం-5

✱ నా బెస్ట్ ఫ్రెండ్ నా చెల్లెలే —శ్రీదేవి 17

18

✱ దూరదర్శిని 23

✱ వెండితెర వెనుక 26

✱ స్టూడియో సంచారం 36

✱ విజయశాంతి క్లోజప్

✱ న్యూస్‌రీల్ 40 ✱ కొత్త సినిమా 44

✱ సినిమా పజిల్ (రు. 500 బహుమతి) 46


## వచ్చే వారం



### ఉగాది ప్రత్యేక సంచిక

ఆశ్చర్యం! ఆశ్చర్యం!!

ఉగాది ప్రత్యేక సంచికలో ఒక ఫోటో కథకీ, ఈ స్టిల్లుకీ బోల్డంత సంబంధం వుంది!

పైవారం సినిమా పత్రిక చూడండి ఈ 'ఆశ్చర్యం' కథ తెలుస్తుంది.

# బొంబాయి సినిమా


## దేవ్ 'ఆనంద్ అవుర్ ఆనంద్'

లైట్స్ రెడీ? ప్రభాకర్ ఆర్ యు రెడీ, చూడండి — నేను యిక్కడ కూర్చున్నా. కెమెరా లోకి చూసి డైలాగ్ మొదలు పెడతాను. చుట్టూ చూస్తూ డైలాగ్ చెప్పాక చప్పట్లువిని యిలా చేయి పైకెత్తగానే, మైట్ క్లోజప్, దెన్ కట్. స్మితా ఎక్కడ నుంచోవాలో తెలుసుగా. ఓ.కే ఏదీ నాకోట్ ఎక్కడ పెట్టారు?"

సెట్లోకి అడుగు పెట్టగానే వినిపించిన మాటలివి.

అంతా నిశ్శబ్దంగా వుంది. అదో ఆఫీసు సెట్. టేబిల్ మీద ఓ పెద్ద కేక్ వుంది. టేబుల్ ఎదురుగా ఏడెనిమిది కుర్చీల్లో జూనియర్ ఆర్టిస్టులు కూర్చున్నారు. బాస్ కుర్చీకి వెనగ్గా "ఆనంద్

సినిమా పత్రికను చూస్తున్న దేవానంద్, సునీల్ ఆనంద్, శరత్‌కుమార్ 'ఆనంద్ ఔర్ ఆనంద్' సెట్లో



హోటల్స్" అన్న అక్షరాలు అర్ధ వర్తులాకారంలో వున్నాయి. అంతా చూడగా ఏదో పెద్ద కంపెనీ బోర్డురూమ్‌లా వుంది. ఏదో మీటింగ్ అవుతూన్నట్లుంది. బాస్ కుర్చీకి పక్కగా బాస్ సెక్రెటరీ నుంచుని వుంది. బాస్ కుర్చీలో చేతిలో కేక్ కోయటానికి ఉపయోగించే కత్తి అటూ యిటూ వూపుతూ మాట్లాడుతున్నారు ప్రొడ్యూసర్ డైరెక్టర్ దేవ్ ఆనంద్.

"ఏదీ కోటు ఎక్కడ పెట్టారు" అని అసహనంగా కుర్చీలో అటూ ఇటూ కదిలారు"

"కాస్ట్యూమ్స్ చూసుకునే అతనెక్కడ" అన్నారు ఎవరో "లంచ్‌కి వెళ్ళారండీ" అన్నారు.

'ఏమిటి-ఇంకా లంచ్-రెండుంపావు గంటలకా నాన్సెన్స్ అందరూ యిలా లేట్ చేస్తే ఇంక పని అయినట్లే" అన్నారు.

ఓ కుర్రాడు పరుగెత్తుకుంటూ వచ్చి "కోటు. ఇక్కడే కుర్చీకి దగ్గరగా టేబిల్ క్రింద తగిలించారండీ" అంటూ తీసి దేవానంద్‌కి తొడిగాడు.

"ఓ కె షాట్ తీసుకుందాం" అని దేవానంద్ 'గోగి. యాక్షన్ అని చెప్పు" అన్నారు గోగి ఆనంద్ వంక చూసి

ఆయన సరే అనగానే "సైలెన్స్. స్టార్ట్ సౌండ్" అని గోగీ ఆనంద్ కేక వెయ్యగానే

"తాజ్ గ్రూప్, షెరాటన్. హిల్టన్ లాంటి ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు గడించిన పెద్ద పెద్ద హోటల్స్ నడుపుతున్న వ్యక్తులు మనకంపెనీతో చేతులు కలిపి. మనతో బిజినెస్ చెయ్యాలని ఉవ్విళ్ళూరుతున్నాయి, మన బిజినెస్ బాగా పెరుగుతుంది, కాని ఏం లాభం, ఇహ చాలు అనుకున్నాను అంతే". ఎదురుగా కూర్చున్న వాళ్ళందరూ బిజినెస్ పెరుగుతుందనగానే చప్పట్లు కొట్టారు.

"ఇహ చాలు అనుకున్నాను అంతే" అనగానే గోగీ ఆనంద్ (అసిస్టెంట్ డైరెక్టర్) కట్ అన్నారు.


దేవానంద్ "ఓ.కే.." అనగానే.

కెమెరామన్ "ఓ.కె. సర్" అన్నారు.

దేవానంద్ దగ్గరికి వెళ్ళి "మీ స్వామి-దాదా" ఎంత వరకూ వచ్చింది అన్నా. పూర్తయింది. ఎడిటింగ్ జరుగుతూ వుంది అన్నారు. "ఇందాక షూట్ చేసిన సన్నివేశం "ఆనంద్ ఔర్ ఆనంద్" కోసం అని వాక్యాన్ని పూర్తిచేశారు దేవానంద్. అక్కడే వున్న సునీల్ ఆనంద్‌ను పరిచయంచేశారు. "మా చిరంజీవి తనుకూడ ఈ చిత్రంలో చేస్తున్నాడు" అన్నారు.

ఈ రోజు షూటింగ్‌లో వున్నాడా" అంటే "ఈ రోజు లేదు" అన్నారు. సీన్ గురించి చెప్తూ.

"ఈ కుర్చీలో కూర్చున్నతను ఆనంద్ హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ స్మితాపాటిల్ సెక్రటరీ, ఎదురుగా కూర్చున్న వాళ్ళు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్. ఇంత ప్రగతి సాధించినా తనకి పిల్లలు లేనందువల్ల ఈ సంపాదనంతా ఎవరికోసం అని నిరుత్సాహం— హోటల్స్ ప్రగతిసాధించినందుకు కేక్ కోసి. పార్టీ అరేంజి చేస్తున్నాడు మేనేజింగ్ డైరెక్టర్,



"బాజార్' సెట్లో ఫరూక్ షేక్, సుప్రియాపాథక్‌లతో దర్శకుడు సాగర్ సర్‌హాది

అదే ఇప్పుడు చిత్రీకరిస్తున్నా" అన్నాడు దేవానంద్

ఇంతలో "లైటింగ్ రెడీ అండీ." అన్నాడు కెమెరామన్.


ఇప్పుడు కెమెరా కుర్చీలలో కూర్చున్న జూనియర్ ఆర్టిస్ట్స్ మీద ఫోకస్ చేయబడింది.

"సరేనండీ! తర్వాత కలుసు కుంటా" అని బయలుదేరబోగా "గుడ్! వెళ్ళిరండి. రెండు రోజుల తర్వాత ఎడిటింగ్‌లో వుంటాను. రండి సరదాగా మాట్లాడుకుందాం. గుడ్ డే" అని షేక్‌హాండ్ చేశారు "గుడ్ డే అండీ, బై సునీల్" అని ఇద్దరికీ చేయి వూపి, రెండవ ఫ్లోర్ నుండి బయటపడ్డాను

—ఏ టి. కుమార్

* * *

## పాఠకుల ఫీచర్




## అంతటా అక్కినేనే

ప్రేమాభిషేకం చిత్రం గుంటూరులోని విజయాటాకీస్‌లో ఫిబ్రవరి 18వ తేదీనాటికి సంవత్సరకాలం ప్రదర్శింపబడి రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన రోజు.

ఆ రోజు రెండో ఆటకు థియేటరు ప్రేక్షకులతో క్రిక్కిరిసి పోయింది. చిత్రంలోని ప్రతి మాటకు, ప్రతిపాటకు చప్పట్లు మారుమ్రోగిపోతున్నాయి.

ప్రభాకరరెడ్డి శ్రీదేవితో ఓ సన్నివేశంలో రాజేష్(అక్కినేని) గురించి చెప్తూ "ఏ క్లబ్బులో చూసినా వాడేనట, ఏ పిల్లతో చూసినా వాడేనట' అంటుండగానే

ఓ ప్రేక్షకుడు ఆ డైలాగ్‌ను కంటిన్యూ చేస్తూ 'ఏ థియేటర్‌లో చూసినా వాడేనట' అనడంలో హాలంతా ఐదు నిమిషాలపాటు ఒకటే చప్పట్లు.

-జి. సత్యనారాయణ(గుంటూరు)




*



# కనుక్కోండి చూద్దాం-5

ఈ ఫొటోలోని హీరోయిన్ ఎవరో తెలుసుకోండి చూద్దాం!

హీరోయిన్ పేరులోని మొదటి అక్షరానికి సంబంధించిన క్లూ కూడా ఫొటోలో ఇచ్చాం। కనుక్కొని కరెక్టుగా రాసినవారి పేర్లు 'సినిమా పత్రిక'లో ప్రచురిస్తాం. మీ పేరు, అడ్రసు రాయడం మర్చిపోకండి!

— ఎడిటర్

## కనుక్కోండి చూద్దాం - 3 ఫలితం

1 శంకరాభరణం రాజ్యలక్ష్మి    2 తాయ్యారి రామేశ్వరి

ఈ ఇద్దరు కథానాయికలను సరిగ్గా గుర్తించిన వారి పేర్లు ఈ క్రింద ప్రకటిస్తున్నాము.

1. యస్. బాలాజీరావు (ఆదోని) 2. పి సత్యనారాయణ రెడ్డి (హనుమకొండ) 3 పి. బోసుబాబు (గుంటూరు) 4. మధిర, ఉమ, మాలతి, వెంకటేశ్వరి (కాకినాడ) 5. ఎన్. వి యస్. ప్రసాద్ (ఏలూరు) 6. కె. ఎస్. ఎన్. కిశోర్ (వరంగల్) 7. కె. సితాపతిరాజు (హైదరాబాద్) •7. ఆర్. ఉదయశ్రీ (కర్నూలు) 9. జి. మణి (వరంగల్) 10. పి. లక్ష్మణ్ (హనుమకొండ) 11. శ్యామ్ (హనుమకొండ) 12. కె. మురళీధర్ (హైదరాబాద్) 13. బి. సుజాత రమేష్ (గుంటూరు) 14. జి. సుబ్బారావు (హైదరాబాద్) 15. వి. గౌరి శంకర్ (జగిత్యాల) 16. ఎ. చిట్టిబాబు (సిర్పూర్ పురా) 17. జి. చిన్నయ్య (ఆద్మూర్) 18. బి. పద్మజ (హైదరాబాద్) 19. జి. నిరంజన్ ప్రసాద్ (హైద్రాబాద్) 20. వి. యజ్ఞనారాయణ (ఒంగోలు) 21. ఎస్. సత్యనారాయణ (గుంటూరు) 22. సి. కృష్ణ (భువనగిరి) 23. బి. శాంతి స్వరూప్ (ఆదిలాబాద్) 24. డి. ఆర్. అన్నపూర్ణ (బోల్నాబ్ పక్తా) ❋


## పజిల్ - 2 కరెక్ట్ సొల్యూషన్

1. జగ్గయ్య—ఏది ధర్మం? ఏది న్యాయం?
2. పి. ఎల్. నారాయణ—ఏమండోయ్ శ్రీమతిగారు
3. రమణమూర్తి—ఏమండోయ్ శ్రీమతిగారు
4. మోహన్‌బాబు - కళ్యాణి
5. అక్కినేని నాగేశ్వరరావు—రాగదీపం
6. జయప్రద—మధురస్వప్నం
7. నారాయణరావు—సుబ్బారావుకి కోపం వచ్చింది
8. హలం—కళ్యాణి
9. అక్కినేని నాగేశ్వరరావు—రాగదీపం
10. సత్యనారాయణ—జయసుధ

సినిమా పత్రిక సినిమా పజిల్ నెం. 2కి ఆల్ కరెక్ట్‌గా రాసిన వారు నలుగురే. బహుమతి మొత్తాన్ని వారికి పంచుతున్నాం.

1. కె. ఆనందరావు (హైదరాబాద్)
2. జి. సుధాలక్ష్మి (విజయవాడ)
3. కె. మాధవి (కర్నూల్)
4. పి. దేవకి (రాజమండ్రి)

## తెలుగు పత్రికలంటేనే ఇష్టం



"ఒక్క తెలుగు పత్రికల వారితోనే మాట్లాడడానికి ఎక్కువ యిష్టపడతాను. వాళ్ళు వున్నది వున్నట్లు రాస్తారు. అనవసరమయిన వాటి జోలికి పోరు. తెలుగు తర్వాత కన్నడంలో రెండు పత్రికలకు, మలయాళంలో రెండు పత్రికలవారికే యింటర్‌వ్యూస్ యిస్తాను. సాధారణంగా తమిళపత్రికలవారితో మాట్లాడడానిక్ గాని, ఇంటర్‌వ్యూస్ యివ్వడంగాని చెయ్యను. తమిళం వాళ్ళు ఏదో సంచలనమైనవార్తను రాయాలన్న కుతూహలంతో అనవసరంగా ఏమిఏమిటో రాస్తారు." అంటుంది లక్ష్మి ❋



శివరంజని
కలర్ ఫోటో: జె.వి

# ఫ్లాష్ బ్యాక్

— సరిత

## 7

మరో అమ్మాయి నిమ్మిచంద్ర. సెవెన్త్ క్లాసులో నా ఫ్రెండ్. నటి రాణీచంద్ర మీకు తెలుసు కదా! ఆవిడ చెల్లెలే నిమ్మిచంద్ర నా ప్రాణ స్నేహితురాలు.

నాతో కలిసి రెండో క్లాసు నుండి ఏడో క్లాసు వరకు చదివింది నిమ్మిచంద్ర. తన అక్కయ్య విమాన ప్రమాదంలో మరణించి మరణించారు.

నిమ్మి స్కూలుకు శెలవు పెట్టి వెళ్ళింది. దుబాయ్ నుండి తిరిగొచ్చే టప్పుడు బొంబాయి నుండి మద్రాసుకు వస్తూండగా యాక్సిడెంట్ జరిగింది.

నిమ్మి ఆస్థికల్ని స్కూలుకు పంపించారు. మేమందరం వరసగా నిలబడి సంతాపాన్ని తెలిపాం. ప్రాణ స్నేహితురాలు మరణించ



నప్పుడే తనూ మరణించింది. అది నాకో పెద్ద షాక్ అయింది. దురదృష్టం ఏమిటంటే, 'నిమ్మి' ఏనాడూ తన అక్కయ్యతో కలిసి బయటకు వెళ్ళ లేదు. వెళ్ళదు కూడా!

'దుబాయ్'లో నాట్య ప్రదర్శన యివ్వడం కోసం రాణీచంద్ర యింట్లో అందరితో కలిసివెళ్ళింది విమాన ప్రమాదంలో అందరూ

డం వల్ల నాకు దుఃఖం ఆగింది కాదు. ఒకరితో గాఢమైన పరిచయం పెంచుకుంటే యిలాగే అవుతుందేమోనని భయం వేసింది. నేను ఎక్కువ చనువుతో మసిలింది ఒక్క నిమ్మితోనే. చీటికీమాటికీ మేమిద్దరం పోట్లాడుకునే వాళ్ళం. వెంటనే ఒకటయ్యే వాళ్ళం! స్కూల్లో యిద్దరూ కలిసి కాపీలు కొట్టేవాళ్ళం! నేనంటే నిమ్మి అమ్మగారికి ఎంతోయిష్టం!

నాకు ఊహతెలిసి, జీవితంలో నేను చూసిన మొదటి మరణం నిమ్మిదే! నా కత్యంతప్రియమైన వారు మరణించడం కూడా అదే మొదలు.

ఒకసారి స్కూలు ఫ్రెండ్స్‌తో కలిసి, షూటింగ్ చూడ్డానికి వెళ్ళాను. 'శ్రీనివాస కళ్యాణం' పౌరాణిక చిత్రం షూటింగ్ ఎ.వి.ఎం. స్టూడియోలో జరుగుతూంది. స్వామివారి దుస్తుల్లో వున్నది రాజ్‌కుమార్ గారని చెప్పారు. కన్నడ నటి మంజుల పట్టుకోకలో మిలమిల మెరిసిపోతున్నారు. అప్పుడు రాజ్‌కుమార్ గారెవరో నాకు తెలియదు రాజ్‌కుమార్, కన్నడ మంజుల యిద్దరూ కలిసి నాట్యం ఆడారు. అందరిలానే నేనూ వేడుకతో షూటింగును చూశాను.

'రేపు నేనూ ఒక ఆర్టిస్టు నవుతానని, నటిస్తానని, నాడు నాకేమన్నా జ్యోతిష్యం తెలుసా? ఒకవేళ తెలిసుంటే, అప్పుడే వాళ్ళని ఒక ఛాన్స్ యిమ్మని అడిగివుండేదాన్ని.

'గుప్పెడు మనసు' చిత్రంలో నాది చాలా మంచి క్యారెక్టర్, అలాంటి క్యారెక్టర్ నా లైఫ్‌లోనే మళ్ళీ వస్తుందా అని కూడా చెప్పలేను. చిన్నపిల్లల మనస్తత్వం లాంటి పాత్ర అది. చిత్రంలో నేను స్కూలుకు వెళ్ళే సన్నివేశాలు వచ్చినప్పుడల్లా నిజంగా స్కూలుకు వెళ్ళినట్టే వుండేది నాకు. "మరోచరిత్ర" పిదప, ఒకటిన్నర సంవత్సరం తర్వాత ఈ పాత్రను వేశాను. ఎన్నో కలర్‌ఫుల్ డ్రెస్సులు, చిన్న అమ్మాయి కదా. ఇష్టమొచ్చినన్ని బట్టలు, ఫ్రాక్స్, మిడీస్, జీన్స్ ప్యాంట్స్.... ఓహ్! ఒకటేమిటి. అన్నిరకాలబట్టల్ని వేసుకున్నాను.

స్విమ్మింగ్ సూట్ కూడా ధరించాను. నేనూ శరత్‌బాబూ కలిసి, బీచ్‌లో పాటపాడే సన్ని

వేశంలో స్విమ్మింగ్ డ్రెస్ వేశాను. టూ పీస్ కాదు! ఒకే పీస్ డ్రెస్ అది. ఆ చిత్రం తర్వాత మరే చిత్రంలోనూ స్విమ్మింగ్ డ్రెస్‌ని వెయ్యలేదు. అంతెందుకు, మోడరెన్ డ్రెస్సులుకూడా ఆ తర్వాత వెయ్యలేము. అదే ఫస్ట్ అండ్ లాస్ట్‌టైమ్!

స్విమ్మింగ్ డ్రెస్ వేసుకుంటే తప్పని నేననను. పాత్రల కోసం కాబట్టి వేసుకోవచ్చు! కానీ, యిప్పటి ప్రేక్షకులు దానిని ఆదరిస్తారో? లేదో? అన్నదే నాభయం. ఆ మధ్య ఒక అభిమాని, నేను తమిళ చిత్రంలో తడిసిన లంగా, బ్లౌజ్‌లో వున్న సీన్‌ని గురించి ఉత్తరం రాశారు.

"చిత్రంలో మిమ్మల్ని అలాంటి బట్టల్లో చూడ్డానికి నా కిష్టం లేదు. మీరలా నటించకండి. డీసెంట్‌గా నటించండి" అని అడ్వయిజ్ యిచ్చారు. ఆ ఉత్తరాన్ని చదవగానే నాకెంతో సంతోషం కలిగింది. అందరూ నా మంచిని కోరే చెబుతున్నారని పించింది.

'గుప్పెడుమనసు' చిత్రంలో సుజాత, శరత్‌బాబు దగ్గర "ఆంటీ, అంకుల్ అంటూ వాళ్ళవద్దే వుండే దాన్ని. తల్లిదండ్రుల కన్నా వీళ్ళ దగ్గరే నయం. అమ్మ మరణించిన తర్వాత సుజాత శరత్‌బాబు నన్ను వాళ్ళింటికి తీసుకువెళ్తారు. వాళ్ళ యింట్లోనే పెరిగేదాన్ని. కొంత కాలానికి నాకు లేడీస్ కాలేజీలో చదివేటంత వయస్సు వస్తుంది. ఒక రోజు పెద్ద వర్షం. సెన్సార్ మెంబర్ అయిన సుజాత ఒక చిత్రాన్ని సెన్సార్ చెయ్యడానికి వెళ్తుంది. ఇక్కడ రేప్‌సీన్ జరుగుతూంటుంది. అక్కడ చిత్రంలో ఒక పెద్దమనిషి కూతురులా పెంచుకున్న ఒక అమ్మాయిని రేప్ చేస్తాడు. ఆ సినిమాను సెన్సార్ చేస్తున్న సుజాత "ఈ సన్నివేశాన్ని ఒప్పుకో"నంటూ వాదన చేస్తూంటుంది. ఇక్కడ సరిగ్గా అలాంటి సీన్ నిజ జీవితంలో జరుగుతుంది.


"ఐయామ్ వెరీసారీ బేబీ!" అంటాడు శరత్‌బాబు అంతా అయిన తర్వాత.

"మీరెందుకు సారీ చెప్పాలి అంకుల్! నేను ప్రతిఘటించి వుంటే మీరేమీ చేసుండేవారు కాదు. నేను ఎదిరించలేదుకదా! ఒకవేళ నాకు తెలియకుండానే నేను మిమ్మల్ని 'లైక్' చేసివుండవచ్చు! ఇటీజ్ నాట్ రేప్! అంటాను నేను.

ఎంతో ఎఫెక్టివ్‌గా వచ్చిందా సీన్. బ్యూటిఫుల్ పిక్చర్ అది. సుజాతతో నేను నటించిన మొదటి చిత్రం అది. ఆ చిత్రంలో సుజాత నన్నెంతి చక్కగా అలంకరించారో మీకు తెలుసా ఓహ్! సింప్లీ సుపర్బ్!

చిత్రంలో సుజాత తమ్ముడు నన్ను ప్రేమిస్తాడు. నాకు అతనితో పెళ్ళి జరిగేటట్టు అందరూ తీర్మానిస్తారు.

## సినిమా పాట కార్టూన్




మూరకొక్క చీరగా-చించుకున్నాను
చింపుకొక్క సొంపుగా విందు చేశాను —వేటూరి

'రేప్' అయిన తర్వాత, ఒక రోజు తమ్ముడు ఊరినుండి వస్తాడు. సుజాత తమ్ముడి పాత్రలో నారాయణరావు నటించారు. నేనీ అమ్మాయినే పెళ్ళాడతానని పట్టువడతారు నారాయణరావు. అప్పుడు సుజాతగారి ఎక్స్‌ప్రెషన్స్‌ని తొమ్మిది క్లోజప్స్‌లో తీశారు. ఎంతో అద్భుతంగా నటించారు సుజాత. ఆ అనుభవాన్ని ఎన్నటికీ మరచిపోలేను

**నాకు తెలియకుండా నేనూ లైక్-చేశాను కాబట్టి అది రేప్ కాదు**

ఆ చిత్రానికి పట్టుకొమ్మ క్లయిమాక్స్ సీన్. చాలాగొప్పగా వుంటుంది.

"కుటుంబంలో కలతలేర్పడి, అందరూ విడివిడిగా అవుతారు. లోపల వాళ్ళలోవాళ్ళే అడ్డుగోడలు కట్టుకుని, దాటి, బయటకు రాలేకపోతుంటారు సుజాత వేరు, శరత్‌బాబు వేరు, నారాయణరావు వేరు, సుజాత తండ్రి వేరు–యిలా ఎవరికివాళ్ళు సంబంధం లేకుండా వేర్వేరవుతారు. పాపను 'చైల్డ్ కేర్ సెంటర్' విడిచి, నేను పనికి వెళ్ళేదాన్ని. ప్రొద్దున్న పాపను అక్కడ వదిలిపెట్టి, ఈవినింగ్ వెళ్ళి తీసుకొచ్చేదాన్ని చివరికి అందర్నీ కలిపి, నా జీవితాన్ని ముగించుకుంటాను. అది క్లయిమాక్స్ సీన్.

అది తొమ్మిది అంతస్థుల భవంతి—మేడలో పార్టీ-అందర్నీ ఇన్‌వైట్ చేస్తాను. అప్పుడు నేను చాలా నెర్వస్‌గా ఫీలవుతూ వుంటాను. నేను చేతులు నులుముకున్నట్లు తీశారు. నిర్జీవంగా, పేలవంగా నవ్వుతాను.

"తాళి బొట్టు తీసుకొచ్చేసని అంటాడు అంకుల్.


"తాళిబొట్టు ఎందుకుఅంకుల్ ఐయామ్ ఆల్‌రెడీ మారీడ్" అని అంటాను.

"ఎ.... ఎవర్ని పెళ్ళిచేసుకున్నావ్?" అడుగుతాడు అంకుల్.

చెబుతానని.... నవ్వుతాను నేను. ఒక చిన్న కథ చెప్పడానికి అనుమతి కోరుతాను. అందరూ నాకేసి చూస్తూంటారు.

మళ్ళీవచ్చేవారం

* * *


తెలుగు వాళ్లు
హిందీలో అగ్రస్థానం లభించింది
ఇంటర్వ్యూ


# నేను తెలుగమ్మాయినని హిందీ పరిశ్రమకి తెలియదు


## —తాళ్లూరి రామేశ్వరి

హిందీచిత్రరంగంలో పేరున్న తారలు చాలమంది దక్షిణాది వారే. అందులో తాళ్ళూరి రామేశ్వరి తెలుగు ఆడపడుచు.

ప్రప్రథమంగా తను నటించిన హిందీ చిత్రం "దుల్హన్ వొహీ జో పియా మన్ భాయే", పెద్ద హిట్. లేఖ్ టండన్ మంచి డైరెక్టర్‌గా తన పేరు నిలుపుకున్నారు. కొత్తమ్మాయి అయినా చాల మంచి ఆర్టిస్ట్ అని రామేశ్వరి గుర్తింపు పొందింది.

చాల మందికి నేను తెలుగు ప్రాంతం నుంచి వచ్చిన విషయం తెలీదు కూడా. మొదట మన తెలుగు వాళ్ళే, హిందీ మాట్లాడ గలదో లేదోనని అనుమానం వ్యక్తం చేశారు. కానీ హిందీ ఫిలిం పరిశ్రమ నా విషయంలో ఎలాంటిసందేహాలకీ తావివ్వలేదు ఆర్టిస్ట్‌గా గుర్తించారు హిందీ ఫీల్డులో టాలెంటుకే గాని ప్రాంతీయతకి గుర్తింపు వుండదని చెప్పడానికి ఇది చాలు.






ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (యఫ్‌టిఐఐ) నుంచి నా మొదటి ఫిలిం వరకూ వున్న టైమ్‌లాగ్ పది లేక పదకొండు నెలలు మాత్రమే మొదటి చిత్రం రాక ముందే ఆఫర్లు రావటం మొదలయ్యాయి. వాటిలో పెద్ద బానర్లు (బి ఆర్. చోప్రా, మోహన్ కుమార్)కూడా వున్నాయి పిక్చర్ హిట్టయినందు వల్ల ఆఫర్లు వచ్చాయని మీఅనుమానం కదూ? కాని మొదటిచిత్రం రిలీజవ్వక ముందే "మేరారక్షక్" చేశాను. ఆఫర్లు మొదట్నుంచీ వున్నాయి కాకపోతే నేనే చాలావరకు రిజెక్ట్ చేశాను.

మీరు రాజశ్రీవారి "సునయన" చేస్తుండగా మీ కన్ను ప్రమాదానికి గురైంది కదా ఆ తర్వాత ఆఫర్లు ఏ విధంగా వున్నాయి? మీరు రిజెక్ట్ చేసినవెన్ని? ప్రొడ్యూసర్లు మిమ్మల్ని తీసివేసిన సందర్భాలు వున్నాయా?

మీరడిగిన ప్రశ్నలో ఆఖరు వాక్యం నుంచి మొదలు పెడతా. కన్ను ప్రమాదం కారణంగా ఒకే ఒక ఫిలింనుంచి తీసివేయబడ్డాను.

"అమర్‌దీప్" అన్న చిత్రం. నేను రిజెక్ట్ చేసిందీ ఒకేఒక చిత్రం "ఆషా" కాని నిర్మాత మీ కన్ను బాగయ్యేవరకూ వేచి వుండగలను." అన్నారు. ఆఫర్లు



# కళా సేవే ప్రజా సేవ

శ్రీమతి జమున సినీరంగానికి స్వస్తి చెప్పి రాజకీయాల్లోకి ప్రవేశిస్తుందనే వార్త యీ మధ్య ఎక్కువగా వినిపిస్తున్నది. యీ విషయంలో సందేహ నివృత్తి కొరకు శ్రీమతి జమునను అడగ్గా

నాకు రాజకీయాల్లోకి ప్రవేశించాలనే ఆసక్తి లేదంటూ గత పార్లమెంట్ ఎన్నికల్లో దుగ్గిరాల నియోజక వర్గంలో నటుడు శ్రీ జగ్గయ్యపై పోటీ చేయమని అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి నన్ను కోరారు. మిత్రులు కూడా నేను రాజకీయాల్లో తప్పకుండా రాణిస్తానని ప్రోత్సహించారు. కాని నాకు ప్రజా సేవ చేయాలంటే రాజకీయాల్లోనే చేరనవసరంలేదనే అభిప్రాయం వుంది కనుక రాజకీయాల్లోకి ప్రవేశించకుండానే నేను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షురాలిగా, ఆంధ్ర



ప్రదేశ్ రంగస్థల వృత్తి కళాకారుల సమాఖ్య అధ్యక్షురాలిగా చేస్తున్నది కూడా సేవే కదా? నాకు రాజకీయాల్లోకంటే కళా సేవలోనే ఎక్కువ తృప్తి వుంది అన్నారు. —శరత్ కుమార్ ❋

# కన్ను ప్రమాదం వల్ల నేను కోల్పోయింది ఒకే సినిమా

తగ్గిన మాట మాత్రం నిజమే కాని. కంటి ప్రమాదం గురించి ఆనోటా ఆనోటా విన్నవాళ్ళు, ఆఖరికి కలుసుకున్నపుడు, కన్ను బాగా వుందే అయ్యో, ఎంత పొరపాటైపోయింది. మేమేవచ్చి మీతో కన్‌ఫర్మ్ చేయ్యకపోయామే అని వాపోయిన వాళ్ళా ఎక్కువే వున్నారు.

ఇప్పుడు ఏయే చిత్రాలు చేస్తున్నారు?

"అగ్నిపరీక్ష"

ఆదత్ సే మజ్‌బూర్ (ఈ రెండు చిత్రాలు విడుదలకు సిద్ధంగా వున్నాయి.) ఆస్ పార్ ప్యాస్, అంధేరా ఉజాలా, వక్త్ వక్త్‌కీ బాత్, యాద్గాష్త్, ప్రతిభ, ద్రోహి, లోక్షి- ఇంకా కొన్ని వున్నాయి.

తెలుగు ఫిలిం ఆఫర్లు వస్తున్నాయా?

వస్తున్నాయి 'సీతామాలక్ష్మి' తర్వాత చాలా ఆఫర్లు వచ్చాయి "మంగళతోరణాలు" చేశాను కాని చాలా రిజెక్ట్ చేస్తున్నాను.

ఎందుకని రిజెక్ట్ చేస్తున్నారు?

మొదటినుంచీ హిందీ చిత్రాలు చెయ్యాలన్న కోరికతోనే ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళాను నాకు నచ్చిన, 'మంచివి' అనుకున్న చిత్రాలు సెలెక్ట్ చేసుకునే చేస్తున్నాను. హిందీలోనూ. తెలుగులో చాలమంది 'లోబడ్జెట్' వాళ్ళు వస్తున్నారు. కాని నాకు నచ్చక రిజెక్ట్ చేస్తున్నాను. నాకు నచ్చకపోతే "బిగ్ బడ్జెట్" వాళ్ళవి కూడా ఒప్పుకోవటంలేదు. నాకు నచ్చినట్లయితే తప్పక చేస్తాను.

బొంబాయిలో వుంటున్నాను కనక, ఇక్కడి నుంచి బయటికి వెళ్ళి తెలుగు చిత్రాల్లో పని చేయటం కొంత కష్టమైన పనే కదా? ఏమంటారు?

ఏమైనా అనాలనుకుంటే,

తాళ్ళూరి రామేశ్వరి
3. హిల్ నికేతన్
మౌంట్ మేరీ, బాంద్రా (వెస్ట్)
బొంబాయి 400 050
పుట్టినరోజు : 6 జనవరి.

— వి.టి. కుమార్

❋ ❋ ❋



# శ్రీలత నా చెల్లెలే కాదు నా బెస్ట్ ఫ్రెండ్

## —శ్రీదేవి

నా చెల్లెలు శ్రీలత ఒక్కతే నాకున్న ఒకే ఒక బెస్ట్ ఫ్రెండ్. మేమిద్దరం రోజుకు కనీసం పది సార్లన్నా దెబ్బలాడకుండా వుండలేం.

ఏదైనా చిత్రంలో నేను మోడరన్ డ్రస్ ధరించానంటే, తనకూ సరిగ్గా అలాంటి బట్టలే కావాలని అమ్మదగ్గర ఏడుస్తూ, మారాం చేస్తుంది.

అలాంటి బట్టలు నేను ధరిస్తేనే బాగా వుంటాయి. నువ్వు వేసుకుంటే బావుండవని, ఏడిపించే దానిని

అలా అన్న వెంటనే పెద్ద దెబ్బలాట ఆరంభమయ్యేది మా ఇద్దరికీ.

నేను నటించిన చిత్రం ప్రొజెక్షన్ వేస్తే మేమిద్దరం వెళ్ళేవాళ్ళం. ఏదన్నా ఎమోషనల్ సీన్‌లో నేను ఏడుస్తూ నటిస్తుంటే "ఎందుకు తల్లీ, అలా ఏడుస్తున్నావ్?" అంటూ నా ప్రక్కన కూర్చొని నన్ను టీజ్ చేసేది.

వెంటనే నాకు కోపం వచ్చేది. మళ్ళీ మా కిద్దరికీ పోట్లాట మొదలయ్యేది. ఏమైనా ఐదు నిముషాల కంటే ఎక్కువసేపు పోట్లాడే వాళ్ళం కాము. ఎందుకంటే మరొకసారి పోట్లాడడానికి ఛాన్స్ చిక్కాలి కదా?

ప్రతి రోజూ షూటింగ్ ముగించి, రాత్రి ఎన్ని గంటలకు యింటికి వచ్చినా, కాస్సేపు నా చెల్లెలితో మాట్లాడందే నాకు నిద్ర పట్టదు.

రోజూ వీడియోలో రెండు సినిమాలు చూస్తాం. నావల్స్ అంటే దానికి చాలా యిష్టం. చదివిన ప్రతి నవలగురించి నాతో చర్చించి, బోర్ కొట్టిస్తుంది. తనకి నాతో షూటింగులకు రావడం అంటే యిష్టంవుండదు. అయినా, నేనే బలవంతంగా నాతో షూటింగులకు తీసుకువచ్చే దానిని.

నేనంటే అమ్మకు ముద్దు శ్రీలతంటే మా నాన్నకు ముద్దు.

చిన్నప్పుడు మేమిద్దరం ఒక తెలుగు చిత్రంలో అక్కాచెల్లెళ్ళుగా నటించాము. ఒకసారి షూటింగ్ జరుగుతున్నప్పుడు.

కుక్కపిల్లి యిక్కడకు తెస్తేగాని నటించనని ప్రొయిక్ చేసింది.

అలా అనకూడదని నేనూ, మా అమ్మ ఎంతచెప్పి చూసినా కుదరలేదు ఇక లాభం లేదనుకుని, కారును పంపించి, యింట్లో వున్న కుక్క పిల్లను తెప్పించిన తర్వాత, షూటింగ్ జరిగింది. అది కోరిన ప్రతీ కోరికా నెరవేరడం చూస్తుంటే, నాకు చాలా అసూయగా వుండేది.

ఆ చిత్రంలో నా చెల్లెల్ని కొట్టే సన్నివేశం ఒకటివుంది. ఆ షాట్‌లో నేనూ వున్నాను. నా చెల్లెల్ని కొట్టబోయే స్త్రీ కొత్త తార.

రిహార్సల్‌లో సరిగ్గా కొట్టలేదావిడ.

"ఏవమ్మా! కొట్టడం కూడా రాదా నీకు!" అంటూ డైరక్టర్ కేకలేసారు. టేక్‌లో ఆవిడ లాగి కొట్టింది నా చెల్లెల్ని. ఆ దెబ్బకు తట్టుకోలేక వెక్కి వెక్కి ఏడ్చేసింది శ్రీలత

ఆ దృశ్యాన్ని చూడగానే నా కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. సీన్ ప్రకారం నేను దుఃఖించకూడదు. మళ్ళీ రీటేక్ చేసారా సీన్ని

నేను నైలెక్స్ చీరల్నే ఎక్కువ ధరిస్తాను. తనకి కాటన్, ఆర్గండీ చీరలంటే యిష్టం. మా యిద్దరికీ ఎలాంటి బట్టలు కొన్నా, యిద్దరికీ ఒకేలాంటి రంగుగల బట్టల్నే కొంటుంది. ఈ విషయంలో మా అమ్మ చాలా స్ట్రిక్టుగా వుంటుంది.

నేను ఔట్‌డోర్ షూటింగులకు వెళ్ళి, యింటికి వచ్చినప్పుడు. తనకి తప్పకుండా ఏదన్నా కొని తీసుకురావాలి. ఒకవేళ మర్చిపోయి వచ్చానంటే, చాలా గొడవ పెట్టేస్తుంది

మేమిద్దరం షేర్ చేసుకునే ఒకే ఒక్క అయిటమ్ మంచం ఒక్కటే. ఐ మీన్ వి స్లీప్ టుగెదర్.

* * *





# దూరదర్శిని

మోహన్‌కుమార్

## భానుమతీ రామకృష్ణ

సంగీత ప్రియులకు, సాహిత్యాభిమానులకు భానుమతీ రామకృష్ణ పేరు చెబితే వొళ్ళు పులకరిస్తుంది. మూడున్నర దశాబ్దాలుగా సంగీతప్రియుల్ని, రెండు దశాబ్దాలుగా సాహిత్యాభిమానుల్ని తన గాన మాధుర్యంతో, రస బంధురమైన రచనలతో అలరిస్తున్నారామె. ఇపుడామె 'భక్తధృవ-మార్కండేయ' చిత్రానికి దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న విషయం మీరందరికీ తెలిసినదే!

"ఈ మధ్య మీరేమీ రాయడం లేదేమిటి?" అని అడిగినపుడామె నవ్వి-

"ఇపుడు కొత్తగా డైలాగులు (భక్తధృవ చిత్రానికి) రాయడం పెట్టుకొన్నాను. ఇతర బాధ్యతలతో పాటు యీ చిత్రానికి యీ బాధ్యతకూడా ఏర్పడడంతో వీలు పడడంలేదు" అన్నారు.

ఇపుడు తీస్తున్న 'భక్తధృవ' చిత్రానికి ముందుగా తియడం కోసం ఒక సబ్జెక్ట్స్ గాశారామె. "అందులో నేనూ, జానకియిద్దరం కలిసి నటిద్దామని రాశాను. అయితే ఏడేళ్ళనాడు టైటిల్ రిజిస్టర్ చేసిన 'భక్తధృవ' చిత్రాన్ని యిపుడు మొదలుపెట్టవలసి రావడంతో ఆ సబ్జెక్ట్‌కి యిది పూర్తయ్యేదాకా బ్రేక్ పడింది. ఈ చిత్రం పూర్తయ్యాక అది ప్రారంభిస్తాను" అన్నారు.

సొసైటీ రిఫార్మ్ మీదవ్యంగ్య ధోరణిలోసాగే యీ చిత్ర కథలో యిద్దరు మహానటీమణులు పాల్గొనడం విశేషమే గాకుండా, ఆ యిద్దర్నీ ఎంతో కాలం క్రితం ఒక చిత్రంలో చూసిన ప్రేక్షకులకి తిరిగి యీ చిత్రంలో చూడగలగటం ఆనందదాయకం కూడా!

అక్కినేని, రాధ 'గోపాలకృష్ణుడు'



## కమలహాసన్

కమలహాసన్ అద్భుతమైన నటుడు. ఏ కేరెక్టర్ యిచ్చినా, ఆ పాత్ర పోషణలో నవ్యత్వాన్ని జొప్పించడానికి కృషి చేస్తాడాయన.

నటుడుగానే కాదు, తను నిర్మించే చిత్రాల్లో కూడా నూతనత్వం వుండాలని కోరుకుంటాడు. అతను నటించిన 'ఎర్రగులాబీలు' చూసినా, అతను తీసిన 'అమావాస్య చంద్రుడు' చూసినా యీవిషయం స్పష్టంగా తెలుస్తుంది. కమల్ వేసే ఒకో కేరెక్టర్ చూస్తుంటే ఆ వేషాన్ని మరెవరూ అంత

గొప్పగా చెయ్యలేరనే భావన కలుగుతుంది. అంత ఒరిజనాలిటీ, తపన వున్న నటులు అరుదుగా కనిపిస్తారు.

దర్శకుడు బాలచందర్ పట్ల కమల్‌కి ఎనలేని గౌరవం వుంది. అతని ఎనిమిదవ ఏట తొలిసారిగా 'కళత్తూర్ కణ్ణమ్మ' చిత్రంలో పరిచయం చేశారు బాలచందర్.

నటుడిగా తనను తీర్చిదిద్దిన దర్శకుడుగా బాలచందర్ గారిని భావిస్తాడు కమల్. బిడ్డ భవిష్యత్తు పట్ల తండ్రి ఎంతటి ఆసక్తి కనపరుస్తాడో, అతని భవిష్యత్తు పట్ల బాలచందర్ అంతటి శ్రద్ధ తీసుకున్నారు.

ఆయన దర్శకత్వంలో నటించిన చిత్రాల ద్వారా కమల్ నటజీవితం అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చింది. బాలచందర్ దర్శకత్వంలో శ్రీ ఎల్. వి. ప్రసాద్ రూపొందించిన హిందీ చిత్రం 'ఏక్ దూజే కేలియే' కమల్ నటజీవితానికి కొత్తమలుపు తీసుకొచ్చింది.

దక్షిణాది భాషలోనే కాక ఉత్తర హిందుస్తానంలో కూడా ఆచిత్రంతో గొప్ప నటుడిగా పేరు తెచ్చుకున్నాడు. హిందీ మార్కెట్‌లో యిపుడు అతని పేరు మార్మోగిపోతోంది. (ఏక్ దూజే కేలియే యిపుడు 38వ వారంలోకి ప్రవేశించినా యింకా హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో నడుస్తోంది). కమల్‌కి అంత సక్సెస్ వచ్చినా, అతనిలో వీసమెత్తు అహం కూడా ప్రవేశించలేదు. ఎంతో సింపుల్‌గా, నిరాడంబరంగా, క్వైట్‌గా ఉండడం చిరునవ్వుతో పలుకరించడం కమల్ వినయ సౌజన్యాల్ని, వివేకాన్ని తెలియ పరుస్తాయి. అతని సక్సెస్‌కి యివి కూడా ముఖ్య కారణాలే!

## రాధిక

తెలుగు చిత్రాల్లో నెమ్మది నెమ్మదిగా స్థిరపడుతున్నది రాధిక. 'న్యాయంకావాలి' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయమైన రాధిక, ప్రతిభావంతురాలైన నటి అని అంతకుముందు విడుదలైన అనేక తమిళ చిత్రాలు నిరూపించాయి.

ఆమె నటించిన తొలి తెలుగు చిత్రం 'న్యాయంకావాలి' శతదినోత్సవం జరుపుకుంటే- ఆ తర్వాత విడుదలైన రాధాకళ్యాణం, కిరాయి రౌడీలు, ఏమండోయ్ శ్రీమతిగారు-మూడు చిత్రాలు వరుసగా హిట్ అయ్యాయి.

పైన పేర్కొన్న నాలుగు చిత్రాల్లోను నాలుగు వైవిధ్యం కలిగిన పాత్రలు పోషించి తెలుగువారి అభిమానాన్ని ఆదరాన్ని చూరగొన్న రాధిక-ఎటువంటి పాత్రనైనా అవలీలగా చేసి మెప్పించగలదన్న ధీమా నిర్మాతల్లో ఏర్పడింది.

తెలుగులో యింత త్వరగా రాధిక పాపులర్ కావడానికి- యిచ్చిన కారెక్టర్‌ను అర్థం చేసుకొని చక్కగా నటించడమే కాదు, క్రమశిక్షణ, సిన్సియారిటీకూడా తోడ్పడుతున్నాయి. 'కయ్యాల అమ్మాయి - కలవారిఅబ్బాయి, బాబులుగాడి దెబ్బ, వయ్యారి భామలు-వగలమారిభర్తలు, యువచిత్ర, క్రాంతిచిత్ర, సునీల్ చౌదరి చిత్రం, ఆదిలక్ష్మి మూవీస్‌వారి చిత్రంలోను ప్రస్తుతం నటిస్తున్న రాధిక, తెలుగు పరిశ్రమలో తిరుగులేని నటిగా స్థిరపడుతున్నదనడం అత్యుక్తి కానేరదు. ఆమె రాకతో మన పరిశ్రమలో ఏర్పడిన హీరోయిన్ల కొరత కొంతవరకూ తగ్గిందనే చెప్పాలి.

❊ ❊ ❊



## నేను చూసిన మొదటి సినిమా



### శ్రీదేవి

నేను చిన్నప్పుడు ఎక్కువగా తమిళ చిత్రాలు చూసేదాన్ని. తెలిసీ తెలియని వయసులో — సినిమా అంటే ఏమిటో అర్థం కాని రోజుల్లో-నేను చూసిన మొదటి చిత్రం "అన్‌బేవా" ఈ చిత్రంలో ఎమ్. జి. ఆర్. బి. సరోజాదేవి నటించారు. మధురై లో ఈ చిత్రాన్ని నేనూ మా చెల్లి-మా అమ్మా-నాన్న అందరం కలసిచూసాము. చూడటం అంటే కళ్ళు తెరకు అప్పగించేసి చూడటం తప్ప ఒక్క డైలాగ్‌కూడా అర్థం అయ్యేదికాదు. పాటలు వచ్చినప్పుడు మాత్రం నాకు తెలియకుండానే ఎక్కడలేని ఉత్సాహం రావడంతో చప్పట్లు కొడుతూ పాటల్ని ఎంజాయ్ చేసాను. ❊

# ఇంతవరకూ నా సినిమాలలో జ్యోతిలక్ష్మి జయమాలిని డాన్సులు లేవు

— దుక్కిపాటి మధుసూదనరావు

**"సినిమా అనేది పవర్‌ఫుల్ మీడియా. దీని ద్వారా ప్రజలను తీర్చిదిద్దలేకపోయినా, యువతను పెడత్రోవపట్టించకూడదు" అన్నారు ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు.**

అభిరుచి వున్న నిర్మాతలలో దుక్కిపాటి మధుసూదనరావు ఒకరు. అన్నపూర్ణా బానర్ మీద చిత్రాలకు ప్రేక్షకులలో మంచి అభిప్రాయం వుంది. సకుటుంబంగా చూడదగ్గ చిత్రాలుగా వాటిని ప్రేక్షకులు పరిగణిస్తూ వుంటారు. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు సినిమా పత్రిక' ఇంటర్‌వ్యూలో చెప్పిన సంగతులు ఇటు పరిశ్రమకూ—అటు ప్రేక్షకులకూ గొప్ప కనువిప్పుగా వుంటాయని ఆశించవచ్చు.

ఆర్టిస్టిక్ విలువలతోపాటు కుటుంబ సభ్యులు చూడదగ్గ చిత్రాలు మాత్రమే తీయగలగాలి. మితిమీరిన సెక్స్, వయొలెన్స్, కథకు సంబంధం లేకున్నా యివన్నీ చిత్రాల్లో యిరికించి సొమ్ము చేసుకోవాలనే ఉద్దేశ్యం నాకు లేదు. ఇతవరకూ మా చిత్రాల్లో జ్యోతిలక్ష్మి, జయమాలిని నృత్యాలు లేవు" అన్నారాయన.

## నావెల్టీ కథలు

సబ్జెక్ట్‌లో ఏం నావెల్టీ వుందని ఆలోచిస్తాను. ప్రేక్షకులు తెలుగు చిత్రాలతోపాటు హిందీ, ఇంగ్లీషు, డబ్బింగ్ చిత్రాలు కూడా చూస్తున్నారు.

మా చిత్రాల్లో స్టోరీ, స్క్రీన్‌ప్లే, సంగీతం టెక్నికల్ వాల్యూస్ మీద కాన్‌సన్‌ట్రేట్ చేస్తాను. ఈ విషయాల్లో నేను ఎప్పుడూ కాంప్రమైజ్ అవడం అనేది జరగదు" అన్నారు.

ఇదివరకు నాగేశ్వరరావును దృష్టిలో పెట్టుకొని కథను ఎన్నుకునేవాళ్ళం. దొంగరాముడు, వెలుగు-నీడలు, తోడికోడళ్ళు చిత్రాల్లో కథాపరంగా సావిత్రికే ఎక్కువ ప్రాముఖ్యం యిచ్చాం అంటూ నిర్మాతగా కమ్మర్షియల్ దృష్టితోపాటు ప్రేక్షకులకు మంచి చిత్రాలు అందించాలనే దృష్టితో

కథల్ని ఎలా ఎన్నుకుంటున్నారో తెలియజేశారు.

సినిమా పరిశ్రమలో అనుభవం లేకున్నా కొంతమంది నిర్మాతలు పెద్దవాళ్ళతో సినిమాలు తీయాలని

చర్చ కూడా వచ్చింది.

చిత్ర నిర్మాణం ఒక పద్ధతి ప్రకారం జరగడంలేదని విచారం వెలిబుచ్చారు.

## నిర్మాతగా

నేను చదువుకునే రోజుల్లోనే

కాలేజీలో సీటుకూడా వచ్చింది, కాని నటనపై వుండే అభిమానం, యింట్రస్టుతో చిత్ర నిర్మాణంవైపు మొగ్గాను అన్నారు.



వస్తున్నారు. ఆర్టిస్టులకు డబ్బు పెంచేస్తున్నారు. పెంచేవాళ్ళు వున్నప్పుడు తీసుకునేందుకు ఆర్టిస్టు ఎందుకు వెనకాడతాడు. స్టోరీ గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఇప్పుడొస్తున్న కథల్లో కారెక్టరైజేషన్ వుండడం లేదు. ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌లో యిదే

ఆంధ్ర నాటక కళా పరిషత్‌కు డాక్టర్ ఎం.ఆర్. అప్పారావుగారు ప్రెసిడెంట్‌గా, నేను జాయింట్ సెక్రటరీగా, సెక్రటరీగా పని చేశాను.

ఇద్దరంకలిసి ఆరుసంవత్సరాల పాటునాటకాలు, డ్రామాలు ఆడాం డాక్టర్ చదవాలనుకొన్న నాకు

## మొదటి చిత్రం

1951 సెప్టెంబర్ లో 'దొంగరాముడు' చిత్రం ప్రారంభించాం. కె. వి. రెడ్డిగారితోనే యీ చిత్రం తీయాలని నిశ్చయించుకున్నందువల్ల ఆయన కోసం మూడు సంవత్సరాలపాటు నిరీక్షించి 54 లో ప్రారంభించి

# సావిత్రి పేరుమీద అవార్డులు అందచేయాలని వుంది

55 అక్టోబరు 2 న గాంధీజయంతి నాడు విడుదల చేసాం అని చెప్పారు.

## బడ్జెట్ చిత్రాలు

మన తెలుగు పరిశ్రమలో భారీ చిత్రాల నిర్మాణం యింకా కొనసాగుతూనేవుంది. మనకు చాలా మంది పెద్దనటులు వున్నారు.

అదే తమిళనాడులో ప్రధాన కథానాయకులిద్దరే వుండేవారు. ఎం. జి ఆర్. రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత చిత్రాల్లో నటించడంలేదు. శివాజిగణేశన్‌తో భారీ చిత్రాల నిర్మాణం జరుగుతుంది

అందుకని చిన్న హీరోలతో తక్కువ బడ్జెట్‌తో చిత్ర నిర్మాణానికి పూనుకుంటున్నారు. బాలచందర్, భారతీరాజా, భాగ్యరాజా ముగ్గురులేక నలుగురు ఆర్టిస్టులతో వారే కథా రచనచేస్తూ తక్కువ బడ్జెట్‌తో అతి తక్కువకాలంలో చిత్రనిర్మాణం చేస్తున్నారు. చిత్రాలు విజయవంతమై ఆ ఆర్టిస్టుకూడా రేట్లు పెంచితే వారిని కాదని మళ్ళీ కొత్తవారికి అవకాశం యిస్తున్నారు.

## మార్పు మంచికే

తెలుగు పరిశ్రమలోకూడా క్రమంగా యింటువంటి మార్పులు వస్తున్నాయి. సాంధీవారి రాధా కళ్యాణంలో ఎంతమంది ఆర్టిస్టులు వున్నారో అందరికి తెలిసిందే కదా. ఐనా ఆ చిత్రం విజయవంతమయింది. కథాబలం వున్న చిత్రం భారీచిత్రమైనా లో బడ్జెట్ చిత్రమైనా విజయవంతమవుతుంది. ప్రస్తుతం భారీ చిత్రమంటే కనీసం 30 లక్ష కు తక్కువగా వుండాలి. ప్రస్తుతం నిర్మాణంలోవున్న మా చిత్రంలోని అందరు ఆర్టిస్టులకు కలిపి రెండున్నర లక్షలే యిస్తున్నాం అని తెలియజేసారు, మధుసూదన రావుగారు.

## క్వాలిటీ ఏది ?

పూర్వం రోజుల్లో డైరెక్టర్‌ను ముందుగా ఎన్నుకుని, కథను ఎన్నుకుని సినిమా ప్రారంభించేవారు. ప్రస్తుతం స్టార్స్‌ను ఎన్నుకుని తర్వాత దర్శకుణ్ణి, కథనూ నిర్ణయించుకుంటున్నారు

స్టార్స్ డేట్స్ ముఖ్యంగాని కథ గురించి ఎవరూ ఆలోచించడంలేదు. సాంకేతిక పరంగా విలువలు పెరిగాయి స్పీడు పెరిగింది. చిత్రాలసంఖ్య పెరిగిందని సంతోషించ వచ్చుగాని క్వాలిటీలో పాత చిత్రాలకు ఏ మాత్రం సరిపోవు నేటిచిత్రాలు.

ప్రస్తుతం సహజత్వం కోసం అభిరుచి పెరుగుతుంది. అందువలె చిత్రనిర్మాణ పద్ధతుల్లోకూడా మార్పు వస్తుంది. అన్నారు.

## థియేటర్లతో ఇబ్బంది

చిత్రాల విడుదలలు యిదివరకటి మాదిరిగా పర్సంటేజి పద్ధతికాదు. రెంటల్ సిస్టంవల్ల అద్దెలు ఎక్కువగా యిచ్చుకోవాలి.



చిత్రం బాగా ఆడినా ఆడకపోయినా థియేటరు అద్దెమాత్రం వారం వారం చెల్లించుకోవాల్సిందే రెంటల్ సిస్టం యింతవరకు జంట నగరాలవరకే పరిమితంగా వుండేది. యిప్పుడు జిల్లాల్లోనూ. సిల్లాను సెంటర్లలోనూ యిదే పద్ధతి అమల్లోకి వచ్చింది.

రెంటల్‌వల్ల థియేటర్ వారికి మేమే డబ్బు ఎదురిచ్చి. ప్రింటు తెచ్చుకోవలసిన పరిస్థితికూడా ఏర్పడుతుంది. మళ్ళీ పర్సంటేజి పద్ధతైతే పరిశ్రమ బాగుపడుతుంది.

జిల్లాల వారి అమ్మకాల వల్ల కొంత కాలంపాటు వ్యాపారం బాగానే సాగుతుంది. పోటీపడి జిల్లాలవారీ కొనుగోలు దారులు రేట్లుపెంచినా అనుకున్నట్లుగా చిత్రం వ్యాపారం చేయకపోవడంతో ఎంతమంది ముందుకు వస్తారు. వస్తున్నారు.

ఒక చిత్రాన్ని కొన్నవారు రెండోసారి కొనేందుకు రావడం లేదు. యిలా కొత్తవాళ్ళు ముందుకు వస్తున్నంతకాలం యీ జిల్లాలవారి కొనుగోలు విధానం వుంటుంది. కొన్నాళ్ళకు యీ పద్ధతికూడాపోయి మళ్ళీ పర్సంటేజి విధానమే వస్తుందని నాకు నమ్మకంవుంది, అన్నారు.

## అంతా కొత్తవాళ్ళతో

మీరు నాగేశ్వరరావు గారితో చిత్రాలు తీయకపోవడానికి ఏదైనా కారణం వుందా ?

మంచి సబ్జెక్ట్‌వస్తే నాగేశ్వరరావుగారితో అంతా కొత్తవాళ్ళను పెట్టి ఓ చిత్రం తీయాలనుంది.

## ఒరిజినాలిటీలేదు

మీ బేనర్‌పై ఎక్కువగా నవలలే చిత్రాలుగా రావడానికి ప్రత్యేక కారణం ఏమైనావుందా ?

మా చిత్రాల్ని ఎక్కువగా ఫ్యామిలీ ఆడియన్స్ ఎడ్యుకేటెడ్‌ఆడియన్స్‌ఆదరిస్తున్నారు. కోడూరి కౌసల్యాదేవి చక్ర



మన యిల్లు మనకుందనే ధైర్యం వుంటే ఎవరైనావస్తారు. నిర్మాతలంతా డబ్బున్న వాళ్లు అనే ఫాల్స్‌ప్రిస్టేజ్‌తో వుంది మన రాష్ట్ర ప్రభుత్వం.

మనకున్న నిర్మాతలు 300 అయితే ఆరుగురికో ఏడుగురికో మాత్రం స్వంత యిళ్ళు వున్నాయేమో మద్రాసులో. సబ్సిడీ యివ్వాలనుకుంటే మొదటి చిత్రం

## నందీ అవార్డులు

సినిమా యిండస్ట్రీతో సంబంధమున్న వాళ్ళు కమిటీలో వుండాలి. డైరెక్టర్ అంటే తెలియకుండా

దర్శకుడికి అవార్డులు యిస్తున్నారు. మూడేసి సంవత్సరాలకు ఒకసారి యిస్తున్నప్పుడు ఎందుకివ్వాలి యీ అవార్డులు.

# ఇప్పటి నవలలన్నీ సినిమాలకోసమే రాస్తున్నట్టుగా వున్నాయి

భ్రమణం నవలను 'డాక్టర్ చక్రవర్తి'గా మొదట నవలా చిత్రంగా తీసాం.

యద్దనపూడి సులోచనారాణిగారి నవల 'ఆత్మీయులు' సారథీ వారికి తీసి యిచ్చాం. 'విచిత్ర బంధం', 'ప్రేమ లేఖలు', 'రాధాకృష్ణ' నవలలు మాత్రమే యింతవరకు చిత్రాలుగా నిర్మించాం. ప్రస్తుతం నవలలన్నీ సినిమాలకి వీలుగా రాస్తున్నారు కాని ఒరిజినాలిటీ వుండడంలేదు

వాసిరెడ్డి సీతాదేవి నవల 'మట్టి మనిషి'ని చిత్రంగా తీయాలని నాకుంది. అది పూర్తిగా యాంటీ సెంటిమెంట్ సబ్జెక్ట్. ఏ నిర్మాతన్నో అడిగినా వద్దంటున్నారే తప్ప ఎవరూ నన్ను ప్రోత్సహించడం లేదు అన్నారు మధుసూదనరావు గారు.

## ఫాల్స్‌ప్రిస్టేజ్

చిత్రపరిశ్రమ తెలుగుదేశానికి తరలిరావడంపై మీ అభిప్రాయం?

పరిశ్రమ యిక్కడ స్థిరపడాలంటే ముఖ్యం నిర్మాత. అతడు లేకుంటే పరిశ్రమ లేదు. ఈ రోజుకు హైదరాబాదులో రికార్డింగ్ థియేటరులేదు డబ్బింగ్ థియేటరులేదు.

కోట్ల రూపాయలు సబ్సిడీ యిస్తున్నారు కాని ఒక కోటి రూపాయలతో యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేయడంలేదు సబ్సిడీ యిచ్చి వెళ్ళండంటే ఎలా? మద్రాసులో వున్న సౌకర్యాలు హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తే సబ్సిడీకూడా అవసరంలేదు. యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేనంతవరకు యిండస్ట్రీ రాదు.

నిర్మాత యిక్కడ స్థిరపడాలంటే ముందు కావలసింది యిల్లు.

పూర్తిచేసి రెండో చిత్రం ప్రారంభంచేయాలి. అపుడే సబ్సిడీ యివ్వాలి.


ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎన్ని కమిటీలువేసినా ఎవరూ ముందుకురారు. సరైన సదుపాయాలు వుంటే పిలవకున్నా ఎవరైనా ముందుకు వస్తారు అన్నారు దుక్కిపాటి.

## ఉత్తమ నటి అవార్డు

నాకు సావిత్రి పేరుమీద ఒక అవార్డును ప్రవేశపెట్టాలని వుంది. ఉత్తమ నటనను ప్రదర్శించే వారికి సావిత్రి అవార్డు ఏటేటా అందజేయాలని నా కోరిక అంటూ తెలియజేసారు దుక్కిపాటి మధుసూదనరావు. — వెంకటరావు

ఫొటోలు : మధు ఫొటో స్టూడియో

* * *



# వెండితెర వెనుక

డి.వి.నరసరాజు

## 4

నా ముఖంలో ఆందోళన గ్రహించి-చిరునవ్వుతో "భయపడకండి! అంత ప్రమాదమేమీ లేదు" అని సిగరెట్టు తీసి వెలిగిస్తూ—

"ఈ విశ్వనాథ సత్యనారాయణగారు మహాకవి! పండితుడు. నిజమే!

ఆయన వ్రాసినది బాగాలేదని అనడానికి—నా తాహతు ఎంత?

కాని—ఏం చెయ్యను?" అన్నారు! నేను కుతూహలంతో వింటుంటే—ఆయన లోలోపల నవ్వుకుంటూ—

"రాత్రి ఒక సీను వ్రాసుకు వచ్చారు! నాయికా నాయకుల ప్రణయఘట్టం! లవ్‌సీన్! గౌరీనాథశాస్త్రి—పూర్ణిమ వీళ్ళిద్దరి మధ్య లవ్‌సీన్ రాయడం కష్టమే! కాని తప్పదుగదా. ఏం చేస్తాం?

కవిగారు వ్రాసుకు వచ్చారు! చదవమన్నాను!

హీరో—హీరోయిన్‌తో అంటాడు "ప్రేయసీ నేను చచ్చిన వెనుక నా ఆత్మ నీ చుట్టునే తిరుగుచుండును" అని. పకపక నవ్వేశారు! నేను కూడా కడుపుబ్బ నవ్వాను?

"పైగా—వేదాంతపరంగా—ఆ వాక్యానికి వ్యాఖ్యానం చెప్పడం ప్రారంభించారు —

"ఎక్కడ చూస్తాం?" అని నిట్టూర్చారు రెడ్డిగారు.

ఈ విషయం శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారిని కించపరచడానికి చెప్పడంలేదు!

"ఆయన ఈ 'మీడియమ్'ను 'స్టడీ' చేయలేదు" అన్నారు రెడ్డిగారు.

ఆ విషయం శ్రీ విశ్వనాథవారు కూడా మనస్ఫూర్తిగా ఒప్పుకున్నారు.

"మాస్! మాస్! అంటారే! వాళ్ళెవరో నాకు తెలియదు! వాళ్ళ రోగం కుదర్చడానికి మీరే తగుదురు!" అని చెప్పి—'వారెవరితోనైనా వ్రాయించుకోమని' వెళ్ళిపోయారు.

ఆ తరువాత, మరొకరిచేత వ్రాయించనూలేదు! 'గీతాంజలి'ని పంస్కరించనూలేదు:

'పెద్దమనుషులు' చిత్రం విడుదలైన తరువాత విజయవాడలో చిత్రంచూచి—విశ్వనాథ సత్యనారాయణగారు రెడ్డిగారికి మూడు పేజీల వుత్తరం వ్రాశారు!

చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ముఖ్యంగా చైర్మన్! 'ధర్మారావు' పాత్ర సృష్టిని గురించి—చాల విపులంగా వ్రాశారు!

నాకు యిప్పటికీ జ్ఞాపకం! ఆ వుత్తరంలో...

"చిత్రం చివరి ఘట్టంలో దేవాలయం కూలినప్పుడు 'పెద్దమనుషులు' నలుగురిలో ముగ్గురే చచ్చారు. ధర్మారావు చావలేదు! అతని ఆత్మ గొప్పది!" అని వ్రాశారు! ఆ వాక్యం చదివి. రెడ్డిగారు. నేను మొహా(మొహాలు చూసుకున్నాం!

చిరునవ్వుతో, రెడ్డిగారు అన్నారు.



"ఏమి ఆత్మో! ఏమి గొప్పో! ఈ మహాకవులతో చాల కష్టం!" అని సిగరెట్టు వెలిగించారు.

* * *

'పెద్దమనుషులు' చిత్రాన్ని గురించి మరో చిన్న విశేషం!

అంతకు ముందు వాహినీ చిత్రాలన్నింటికీ పబ్లిసిటీలో—వాహినీవారి 'భక్తపోతన', వాహినీవారి "గోసుందరి కథ" వాహినీవారి 'మల్లీశ్వరి' అని వుండేవి.

పెద్దమనుషులు చిత్రానికి మటుకు—వాహినీ వారి 'పెద్దమనుషులు' అని కాకుండా—

'పెద్దమనుషులు' అని- దాని క్రింద 'వాహినీ చిత్రం' అని వుంటుంది.

ఈ మార్పు వెనుక ఒక చిన్న పిట్ట కధ వుంది!

'పెద్దమనుషులు' చిత్రానికి స్క్రిప్టు వర్కు వాహినీ ప్రొడక్షన్స్ ఆఫీసు (కోడంబాకం హై రోడ్డు)లో జరుగుతుండేది.

ప్రతిరోజూ—ఉదయం 9 నుంచి 12-30 వరకు-సాయంత్రం 4 నుంచి—8 వరకు పనిచేసే గంటలు!

నేనూ కె. వి. రెడ్డిగారు సాయంత్రం గదిలో కూర్చుని స్క్రిప్టు వర్కు చేస్తుండేవాళ్ళం!

మరో గదిలో-బి.యన్. రెడ్డిగారు కూర్చునే వారు అప్పటికి 'మల్లీశ్వరి' విడుదలైంది. తరువాత చిత్రం ఏం తియ్యాలా అని ఆలోచనలో వున్నారు!

సాయంత్రం అయ్యేసరికి- వాహినీ పిక్చర్స్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ) మేనేజింగ్ డైరెక్టర్ బ్రిజ్‌మోహన్‌దాసుగారు గూ ప్రొడక్షన్స్ ఆఫీసుకు వచ్చేవార


ఒక్కొక్క రోజు పెందల పని ముగించి—కెవి రెడ్డిగార నేనూ, బియార్‌దాస్‌గారూ కారు వాహినీ స్టూడియోకి వెళ్ళేవాళ

స్టూడియో 'లాన్'లో కుర్చ వేసి వుండేవి. మేము వెళ్ళేసర నాగిరెడ్డిగారు చక్రపాణి కూర్చుని ఉండేవారు.

వచ్చేవారం

## అద్దెకొంపలో సూపర్ మాన్

క్రిస్టొఫర్ రీవ్' చెప్పగానే అందరికీ 'సూపర్‌మాన్' చిత్రం గుర్తొస్తుంది వెంటనే. ఎంచేతంటే అతనే ఆ చిత్రంలో సూపర్‌మాన్‌గా నటించింది గనక. ఇరవై ఎనిమిదేళ్ళ రీవ్ ఇపుడు న్యూయార్క్‌లో వో అద్దె కొంపలో తన ఇరవైనెల్ల కొడుకుతో రోజూ ఆడుకుంటున్నాడట త్వరలోనే ఓ మాంచి ఇల్లూ, కుక్కలూ గుర్రాలు కొనుక్కుని ఆతర్వాత తన శ్రీమతిని పెళ్ళిచేసుకుంటానంటాడు. మళ్ళా సూపర్‌మాన్‌గా 'సూపర్‌మాన్-టు' 'సూపర్‌మాన్-త్రీ' చిత్రాలలో టైటిల్ రోలుకు గాను ఎగ్రిమెంటులు పుచ్చుకునేడు.



సినీ 'మా' అందాలు



యన్.టి. రామారావు, కృష్ణ
'వయ్యారిభామలు - వగలమారిభర్తలు'

# స్టూడియో సంచారం



యన్. టి. ఆర్., శ్రీదేవి 'వయ్యారి భామలు-వగలమారి భర్తలు'

## వయ్యారి భామలు వగలమారి భర్తలు

ఏ.వి.ఎం.లో ఓ పెద్ద సినిమా షూటింగ్ జరుగుతోంది. పెద్ద సినిమా అనగానే ఎన్ని రీళ్ళు అని అడుగుతారేమో!

పెద్ద సినిమా అంటే యిక్కడ పెద్ద నటీనటులందరూ కలసి నటిస్తున్న సినిమా అని అందరూ అంటూ ఉంటారు కనుక, నేనూ పెద్ద సినిమా అంటున్నాను.

"యింతకీ ఆర్టిస్టులు ఎన్. టి. ఆర్, కృష్ణ. శ్రీదేవి, రాధిక యింతా"

### బెడ్ రూం సీన్

ఏమిటి ఏదో అంటున్నారు. యిప్పటికే చాలా పెద్ద ఆర్టిస్టు లందరూ లిస్‌లోకి వచ్చేసారనా! లిస్టులోనేకాదు....వాళ్ళు నలుగురు ఫ్లోర్‌లో ఉన్నారని తెలిసింది. ముందు లోపలికెళ్ళి షూటింగ్ చూద్దాం.

ఫ్లోర్‌లోకి వెళ్ళేసరికి ఎన్. టి.ఆర్. నైట్ డ్రెస్‌లో డబుల్ కాట్ బెడ్ మీద బుక్ చదువుతూ కూర్చున్నారు.

అబ్బ...వస్తే వచ్చాను కానీ సరిగ్గా బెడ్‌రూమ్ సీన్ తీసే టైమ్‌కి ఫ్లోర్‌లో ఉన్న సెట్‌లోకి వచ్చేసినందుకు నాకు చాలా ఆనందం వేసింది.

### హార్లిక్సా!

చూడగానే బెడ్‌రూమ్ సీన్ తీస్తున్నారని గ్రహించాను కానీ హీరోయిన్ కనబడటంలేదు హీరోయిన్ లేకుండా బెడ్‌రూ[illegible] సీన్ ఏమిటి? పంచదారలే[illegible] కాఫీలా అనుకుంటున్నాను.

యింతలో చేతిలో ఓ గ్లా[illegible] పట్టుకొని చకచకా డబుల్ కా[illegible] బెడ్ దగ్గరకు నడిచివస్తోం[illegible] ఆ గ్లాస్‌లో మాత్రం కాఫీలేదు. హార్లిక్స్ ఉంది.

"శ్రీదేవి తీసుకొస్తున్నది నిజంగా హార్లిక్సేనా" అని ఓ విజి టర్ నన్ను అడిగాడు.

# స్టూడియో సంచారం

"ఏం తాగుతావా ?" అన్నాను.

శ్రీదేవి చేత్తో పట్టుకొచ్చి యిచ్చే హార్లిక్స్ తాగే అదృష్టం ఎలాగూ ఉండదు. కనీసం ఆగ్లాస్ అయినా ముట్టుకుంటే నాకు చాలా తృప్తిగా ఉంటుంది అన్నాడు అతను అమాయకంగా.

"ఓ-గ్లాస్‌దేముందీ ... షాట్ అయిపోగానే నీ చేతికి వచ్చేలా చేస్తానులే ?" అని అతనికి ధైర్యం చెప్పాను.

దర్శకులు కట్టా సుబ్బారావు చాలా హుషార్‌గా ఉన్నారు

ఎన్.టి.ఆర్. శ్రీదేవిల నుద్దేశించి "ఏక్షన్" అన్నారు.

శ్రీదేవి చకచకా హార్లిక్స్ పట్టుకొచ్చి ఎన్. టి ఆర్.కు ఇచ్చింది.

## పాల సీసా యివ్వు ?

"ఏమిటి యిది ?" అని ఆశ్చర్యంగా అడిగారు యన్.టి.ఆర్.

"హార్లిక్స్" అంది ముద్దుగా శ్రీదేవి.

"మధ్యలో అదెందుకు ?" అంటూ శ్రీదేవిని దగ్గరకు లాక్కొని మంచంమీద కూర్చో బెట్టుకొని భుజాలమీద చేతులువేసి కౌగలించుకోడానికి ప్రయత్నించారు యన్. టి. ఆర్.

"ముందు ఈ హార్లిక్స్ తీసుకొంటే యింకా స్ట్రాంగ్‌గా ఉంటారు" అని మళ్ళీ అడిగింది శ్రీదేవి.

యన్. టి. ఆర్. నవ్వుతూ "నా కొక సహాయంచేస్తావా ?" అని అడిగారు.

"చెప్పండి. దానిదేముంది ?" అంది చిలిపిగా శ్రీదేవి,

"గొల్లభామ పాల దబ్బాలు అమ్ముతారు అవి తీసుకొచ్చి, ఆ పాలు సీసాలోపోసి, దానికొక పీకపెట్టి ఆ సీసా నా నోట్లోపెట్టు" అని నోరు చప్పరించారు.

"అబ్బ....పొండి నాకిక్కడ చాలా పనులున్నాయి" అంటూ యన్.టి.ఆర్. కౌగిలినుంచి బలవంతంగా తప్పించుకొని గబగబా



కృష్ణ, రాధిక 'వయ్యారి భామలు-వగలమారి భర్తలు'

# స్టూడియో సంచారం

అక్కడనుంచి వెళ్ళిపోయింది.

"ఛీ పథ్యం ఆహారం-పథ్యం పాలు" అంటూ యన్.టి.ఆర్. విసురుగా ఆ గ్లాస్‌ను నేలకేసి కొట్టారు. గ్లాస్ స్పీడ్‌గా లెక్కపెట్ట లేనన్ని ముక్కలయింది.

కట్టా సుబ్బారావు కట్ అన్నారు.

నా ప్రక్కనున్న విజిటర్ గబుక్కున పగిలిన ఆ గ్లాసుకు సంబంధించిన గాజు పెంకు నొకదానిని ఎవరూ గమనించనంత టైమ్‌లో చక్కున తీసుకొని చేతితో పట్టుకున్నాడు.

నేను ఓరగా అతని వంక చూసాను.

నా జన్మ ధన్యమయిందన్నట్లు ఫీల్ అవుతున్నాడు.

ఏదో సరదాగా ఆ గ్లాస్ ముట్టుకోవాలని ఉందని నాతో అన్నాడను కొన్నాను కానీ అతను సిన్సియర్‌గా ఆ పగిలినగాజు ముక్కను పట్టుకొని తృప్తిపడుతుంటే చాలా ఆశ్చర్యం వేసింది

పగిలిన గాజు పెంకుల వంక చూస్తూ...గ్లాసు బాగా నే పగిలింది. ఫీల్డ్‌లోకి కరెక్ట్‌గా వచ్చిందా? అన్నారు కెమెరామెన్ ప్రకాష్ వంక చూస్తూ

"బాగా వచ్చింది సార్" అన్నారు కెమెరామెన్ పి. యస్. ప్రకాష్.

## రోమాంటిక్ ఫోజ్

"సార్ స్టిల్" అంటూ స్టిల్ ఫొటోగ్రాఫర్స్ ఎన్. టి. ఆర్. దగ్గరకు వచ్చారు.

"శ్రీదేవిని పిలవండి" ఆర్డర్ యిచ్చారు కట్టా.

శ్రీదేవి వచ్చింది.. యన్.టి. ఆర్. శ్రీదేవిలు బెడ్ మీద కూర్చొని....రొమాంటిక్ ఫోజు లిస్తున్నారు. ఫ్లాష్‌లు వెలుగుతున్నాయి. కెమెరాలు "క్లిక్" అంటున్నాయి. "ఒన్ మోర్ సార్" "ఒన్ మోర్ సార్" అంటూ ఫొటోగ్రాఫర్స్ యింకా ఫోజులిమ్మని అడుగుతున్నారు.

ఎన్. టి ఆర్. శ్రీదేవి రకరకాల ఫోజులిస్తున్నారు.

ఫోజులిస్తూ ఉంటే ఫొటోలు తీస్తూనే ఉన్నారు....

ఎంత సేపటికీ ఫోటోగ్రాఫర్స్ ఎవరూ "యికచాలు" అన్నట్లుగా అక్కడ్నుంచి కదలకపోవడంతో యన్. టి. ఆర్. కట్టాసుబ్బారావుగారితో ఏం బ్రదర్ నాకూ—శ్రీదేవికి యిదే లాస్ట్ సీన్ అని చెప్పారా ఏమిటి? యిన్ని స్టిల్స్ తీసేస్తున్నారు....మా కింకా పాటలున్నాయి...." మర్చిపోయారా? అన్నారు నవ్వుతూ....

యన్.టి ఆర్. వేసిన జోక్‌కు అందరూ ఘొల్లున నవ్వారు.



రాజ్యలక్ష్మి 'అనంతరాగాలు'

## మళ్ళీ బెడ్‌రూం సీనే

షాట్ పూర్తయింది. యన్. టి.ఆర్ శ్రీదేవిలు ఫ్లోర్ బయటకు వెళ్ళారు.

నెక్ట్స్ సీన్ ఏమిటి? అని అడిగాను. మళ్ళీ బెడ్ రూమ్ సీనే అన్నారు కట్టా.


యిప్పుడేగా తీసారు....అని అనుమానంగా అడిగాను.

యిప్పుడు కృష్ణ-రాధికగార్లతో తీయాలి....అంటూ ఆ ఫ్లోర్‌లోనే ఉన్న యింకో బెడ్‌రూమ్ దగ్గరకు వెళ్ళి లైటింగ్ ఎరేంజిమెంట్స్ చేస్తున్నారు.

## ఏ ఇజ్రాయిల్ ?

ట్వంటీయత్ సెంచురీఫాక్స్ సమర్పించిన సంగీత భరిత హిట్ చిత్రం 'ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్' చిత్రం ఎరగని వారు, పాటలు విని ఆనందించని వారు బహుశా వుండరు.

చిత్రం విడుదలయిన వారం రోజులకి ఓ తమాషా జరిగింది. చిత్ర కథ 1929 చెందినదిగా దర్శకుడు చెబుతాడు. చిత్రంలో ఓ చోట పళ్ళు అమ్ముతున్న ఓ చెక్క పెట్టెమీద 'ఇజ్రాయిల్' అన్న పదం వుంటుంది. నిజానికి 1929 నాటికి ఇంకా ఇజ్రాయిల్ ఏర్పడలేదు. ఈ తప్పుని చాలా మంది ప్రేక్షకులు పై స్టూడియో వారికి తెలీజేసేరుట. అందుకు గాను చిత్రానికి పని చేసిన సెట్ డెకొరేటర్ ప్రతికా ముఖంగా తన తప్పును అంగీకరించేడుట. ✽



# స్టూడియో సంచారం

ఈ బెడ్‌రూమ్ హీరో హీరోయిన్‌లు కృష్ణ—రాధికలు రెడీ అంటూ కెమెరా ముందుకు వచ్చారు

దర్శకులు కృష్ణ సన్నివేశాన్ని వివరిస్తున్నారు.

సైలెన్స్

"కృష్ణ ప్రక్కన రాధిక బావుంది" అని ఎవరో కామెంట్ చేసారు

వాళ్ళిద్దరూ కలిసి నటించడం "యిదే ఫస్ట్" అని యింకొకరు వివరిస్తున్నారు.

"సైలెన్స్" అన్నారు కట్టా.

వెంటనే అక్కడున్న విజిటర్స్‌లో ఒకతను తాను కూడా యూనిట్‌కు సంబంధించిన వ్యక్తిలా ఫీల్ అవుతూ 'సైలెన్స్' అని సెట్ అంతా అదిరిపోయేలా అరిచి.... చూసారా ఎంత గట్టిగా అరిచానో అన్నట్టుగా .... అక్కడున్న విజిటర్స్ అందరివంకా గర్వంగా చూసాడు....

ఆ అరుపుకు అక్కడున్న వాళ్ళందరూ అదిరిపోయి ఆ విజిటర్ వంక చూసారు.

కట్టాగారు కూడా అతనివంక ఓసారి చూసి... మళ్ళీ "సైలెన్స్" అన్నారు.

పట్టువదలని విక్రమార్కుడిలా అతను మళ్ళీ "సైలెన్స్" అని కంటిన్యుటీ పోకుండా అరిచాడు.


"సైలెన్స్ అంటే అందరూ సైలెంట్‌గా ఉండమని.... అంతే కానీ సైలెన్స్ అని గట్టిగా అరవమని కాదు" అన్నారు నవ్వుతూ కృష్ణ.

ఆ మాట అన్న వెంటనే అందరూ ఆ విజిటర్ వంక చూసి ఘొల్లున నవ్వారు. తన అమాయకత్వానికి సిగ్గుపడిపోయాడు విజిటర్.


మందపతి

కట్టా నవ్వుతూనే సైలెన్స్ అన్నాడు

ఈసారి ఏ గొడవా లేకుండా



పూర్ణిమ, 'నాలుగు స్తంభాలాట'



శోభన్, కృష్ణ 'కృష్ణార్జునులు'

షాట్ బిగిన్ అయింది.

మంచంమీద కూర్చున్న కృష్ణ తన దగ్గరకు వచ్చిన రాధిక వంక చూసి...."టిఫిన్ ఏదీ" అని ఆశ్చర్యంగా అడిగాడు—

"తీసుకు రాలేదండీ"- అంది మెల్లిగా.

"అయితే నువ్వొక పని చెయ్యి" అన్నారు సీరియస్‌గా

"ఏమిటండీ" అని అడిగింది రాధిక.

"నీ పేరు చంద్రమతి కాదు. మందమతి అని మార్చుకో".... నవ్వుతూ....

"అది కాదండి ఈ వేళ

# స్టూడియో సంచారం

ప్పుడు తింటే ఆరోగ్యం చెడిపోతుందని అక్కయ్య చెప్పింది" అంది భయం భయంగా—

పిచ్చిదాని. .మొగుడికీసున్నుండిలు పెట్టడానికి కూడా అక్కయ్య పర్మిషన్ కావాలా!" అంటూ రాధికను దగ్గరకు లాక్కొని కౌగలించుకున్నారు కృష్ణ.

'కట్' అన్నారు కట్టా. వెంటనే కెమెరామెన్ ప్రకాష్‌వంకచూశారు

'ఓకేనా' అడిగారు

నాకు ఓకే....మీకు ఓకే అయిందో లేదో చెప్పండి అన్నారు ప్రకాష్.

"నాకెప్పుడో ఓకే" అన్నారు కట్టా.

కృష్ణ-రాధికలు మంచంమీద నుంచి లేవబోయారు.

"సార్ స్టిల్" అన్నారు కట్టా.


ఫొటోగ్రాఫర్స్ దండయాత్ర మళ్ళీ ప్రారంభం అయింది.

"ఇప్పుడు టైం ఒంటిగంట అయింది. ఇంకొక్క షాట్ బేలన్స్ వుండిపోయింది. అది తీస్తే బావుంటుంది. ఏం చేద్దాం!" అన్నారు కట్టా.

"ఎంత సేపు పడుతుంది?" అని అడిగారు కృష్ణ.

"పది నిమిషాల్లో అయిపోతుంది" అన్నారు కట్టా.

"సరే తీసేయండి" అని గ్రీన్ సిగ్నల్ యిచ్చి, సెట్‌లో వున్న ఇంగ్లీషు మాగజైన్‌ను తిరగేస్తూ కూర్చున్నారు కృష్ణ.



రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య 'ప్రేమమూర్తులు'

రాధిక డ్రెస్ ఛేంజ్ చేసుకోవడానికి వెళ్ళింది.

కట్టా సుబ్బారావు ఎరేంజ్‌మెంట్స్ పర్యవేక్షిస్తూ యమా బిజీగా అటూ యిటూ తిరుగుతున్నారు

బెడ్‌రూమ్ సీన్స్ రెండూ అయిపోయాయికనుక....అక్కడి నుంచి బయలుదేరాను.

యన్.టి.ఆర్, కృష్ణ, శ్రీదేవి, రాధిక, రావు గోపాలరావు. అల్లు రామలింగయ్య, నూతన్‌ప్రసాద్, భానోజీ, రమాప్రభ, పండరీబాయి, యస్. వరలక్ష్మి నటిస్తున్న "వయ్యారి భామలు — వగలమారి భర్తలు" చిత్రానికి డి.వి నరసరాజు, రాజన్ నాగేంద్ర, వేటూరి, పి. యస్. ప్రకాష్, కృష్ణారావు

## హేమమాలిని అప్పులు

డ్రీమ్ గర్ల్‌గా అందరి హృదయాల్లోనూ స్థానం సంపాదించుకొని ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి కొన్ని లక్షల రూపాయలను సంపాదించుకున్న హేమమాలిని ప్రస్తుతం డబ్బుకు యిబ్బంది పడ్తున్నట్లుగా వుంది.

తను చిత్రాల ద్వారా కష్టపడి




సంపాదించిన డబ్బంతా తన యింటి ఖర్చులకు, కుటుంబ సభ్యులకు విలాసాలకు మాత్రమే వుపయోగపడుతుంది కాని తనకంటూ కొంతైనా మిగుల్చుకోలేకపోతున్నది.

కుటుంబ సభ్యులు చేస్తున్న వ్యాపారాలు, తీస్తున్న చిత్రాలు విపరీతంగా నష్టపోవడం యిందుకు కారణం. తల్లి స్వంతంగా నిర్మించిన 'స్వామి' చిత్రంలో విపరీతంగా నష్టం వచ్చింది.

హేమమాలిని ఇన్‌కమ్‌టాక్స్ వారికి సుమారు పదమూడు లక్షల రూపాయల ఆదాయం పన్ను చెల్లించాల్సివుంది. అలాగే ఎఫ్. సి. మెహ్రాకు చెల్లించాల్సిన ఐదు లక్షల రూపాయలను ప్రతినెలా వాయిదాల్లో యిస్తున్నది. ఈఅప్పులన్నీ తీరేందుకు హేమమాలిని ఎక్కువ చిత్రాల్లో పనిచేయాల్సిన అవసరం ఏర్పడింది.

*

# స్టూడియో సంచారం

ముఖ్య సాంకేతిక వర్గం.

కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే. దర్శకత్వంలో జి.ఆర్.పి. పిక్చర్స్ పతాకంపై గురుపాదం నిర్మిస్తున్న ఈ చిత్రం రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. మార్చిలో మూడవ షెడ్యూలు జరుగుతుంది.

## కీర్తి-కాంతం-కనకం

ఏ. వి. ఎం. ఏడవ ఫ్లోర్ బయట కొత్త హీరోయిన్స్ మంగళగౌరి, లలిత– యిద్దరూ కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు.

అయితే లోపల ఫ్లోర్‌లో.... తప్పకుండా షూటింగ్ జరుగుతుందన్న నమ్మకం కలిగి, ఫ్లోర్ దగ్గరకు బయలుదేరాను.

ఇంతలో షాట్ రెడీ అవడంతో మంగళగౌరి, లలిత ఫ్లోర్‌లోకి బయలుదేరారు.

ఫ్లోర్‌లోకి వెళ్ళేసరికి....యు. విశ్వేశ్వరరావు సీరియస్‌గా.... ఇన్‌స్పెక్టర్ పాత్రధారి రాళ్ళబండి కామేశ్వరరావుకు సన్నివేశం వివరిస్తున్నారు.

### సైలెన్స్ షాట్

షాట్ రెడీ అన్నారు. షాట్ తీశారు....డైలాగ్స్ లేకుండా, కేవలం ముఖంలోని హావభావాలను చిత్రీకరించారు.

షాట్ పూర్తయిన వెంటనే "మంగళగౌరీ రెడీయా?" అన్నారు విశ్వేశ్వరరావు.

"రెడీ సార్!" అంటూ అద్దంలో తన మొహాన్ని ఓసారి చూసుకొని. నుదుటిమీది బొట్టును చెరిగినట్లుగా చేసుకొని. తల చిందరవందరిగా వున్నట్లుగా చేతితోనే సరిచేసుకొని, కెమెరా ముందుకు వెళ్ళింది.

లలిత మాత్రం మామూలుగా కూర్చొంది. "మీ షాట్ ఇప్పుడు లేదా?" అని అడిగాను.

"నా వర్క్ అంతా ఫినిష్ అయిపోయింది. ఇంటికి వెళ్ళడానికి రెడీగా వున్నాను" అన్నది లలిత.

"సైలెన్స్" అని విశ్వేశ్వరరావు అనేసరికి, అందరూ సైలెంట్ అయిపోయారు.

జైలు సెట్‌లో.....ఓ సెల్‌లోకి మంగళగౌరి వెళ్ళింది.

దర్శకులు విశ్వేశ్వరరావు కెమెరాలోనుంచి చూస్తూ, మంగళగౌరికి ఎక్కడ నిలబడాలో ఆ స్పాట్‌ని వివరించి చెపుతున్నారు.

మంగళగౌరి అలాగే నిలబడింది.

విశ్వేశ్వరరావు వెళ్ళి, "మొఖం మరీ ఎక్కువగా చెమటపట్టినట్లు వుండి" అంటూ మంగళగౌరి మొహాన్ని కిర్చీఫ్‌తో అక్కడక్కడ తుడిచి, తనకు కావలసిన ఎఫెక్ట్ ఆ మొఖంలో వచ్చేలా చేసుకున్నారు.

షాట్ ప్రారంభం అయింది,

### స్పీడు వద్దు

"థాంక్ యూ వెరి మచ్ సార్" అంది మంగళగౌరి.

ఈ డైలాగ్ విశ్వేశ్వరరావును మంగళగౌరి అభినందిస్తూ అన్న డైలాగ్ ఏమో అని పొరపాటు పడ్డాను. కానీ అది చిత్రంలో డైలాగ్. తీసేది క్లోజప్ షాట్ కనుక అక్కడ యింకో ఆర్టిస్ట్ లేరు. అందువలన విషయం




నరేష్‌కుమార్,
పూర్ణిమ,
'లగు స్తంభాలాట'

# స్టూడియో సంచారం



ఖానుచందర్, వందన, సాధన, సుమన్ 'ఇద్దరు కిలాడీలు'

ఏమిటో అర్థంకాలేదు.

"థాంక్ యూ వెరీ మచ్" అన్న డైలాగ్‌ను నువ్వు ఫ్రీగా చెప్తున్నావు. చెప్పలేక చెప్పలేక చెపుతున్నట్లుగా కొంచెం స్లోగా ఉండాలి- స్పీడ్‌గా వద్దు అన్నారు విశ్వేశ్వరరావు.

షాట్ మళ్ళీ ప్రారంభం అయింది.

"థాంక్ యూ వెరీ మచ్" అని నెమ్మదిగా విశ్వేశ్వరరావు చెప్పినటుగా మంగళగౌరి చెప్పింది. షాట్ ఓకే అయింది.

విశ్వశాంతి విశ్వేశ్వరరావు ఎక్కువగా ప్రయోగాత్మక చిత్రాలు నిర్మిస్తారు కనుక కమర్షియల్ చిత్రాలలో ఉండే హంగు-ఆర్భాటాలు ఆయన చిత్రాల్లో కనిపించనట్లే షూటింగ్ జరుగుతున్న ఆ ఫ్లోర్‌లో కూడా ఏ విధమైన హడావుడి లేదు.

వాతావరణం అంతా చాలా ప్రశాంతంగా ఉంది. విజిటర్స్ చూడటానికి ఎవరైనా వచ్చినా వెంటనే వెళ్ళిపోతున్నారు. కనుక విజిటర్స్ వలన ఎటువంటి ఇబ్బందులు లేవు.

## డిఫరెంట్ వే

షాట్ పూర్తయిన తర్వాత చిత్రంగురించి వివరాలు చెప్పమని విశ్వేశ్వరరావు గారిని అడిగాను.

అందుకు ఆయన సమాధానమిస్తూ....ఫర్ ది ఫస్ట్‌టైమ్ ఎ లవ్ స్టోరీ-ఫ్రమ్ విశ్వశాంతి లవ్ ఇన్ ఎ డిఫరెంట్ వే-

దేర్ ఈజ్ సెక్స్- బట్ ఇటీజ్ నాట్ సెక్సీ.

దేర్ ఈజ్ వైలెన్స్ బట్ ఇటీజ్ నాట్ వైలెన్స్

దేర్ ఈజ్ క్రైమ్ ఇటీజ్ ది థీమ్ ఆఫ్ ది ఫిల్మ్ ఐకాంట్ హెల్ప్" అన్నారు.

ఏమిటి అంతా ఇంగ్లీషులోనే చెప్పారని అనుకుంటున్నారా కొన్నికొన్ని మాటలు ఇంగ్లీషులో చెబితేనే బావుంటాయి- అందుకని ఈ చిత్రం గురించిన వివరాలను క్లుప్తంగా ఇంగ్లీషులోనే చెప్పారు.

## సస్పెన్స్

సన్నివేశం ఏమిటి? హీరోయిన్ ఎవరైనా హత్య చేసి జైలు కొచ్చిందా? ఏమిటి విషయం? అని అడిగాను

ఆ విషయం మాత్రం సస్పెన్స్ అన్నారు విశ్వేశ్వరరావు. మరి ఈ విషయం తెలుసుకోవాలంటే "కీర్తి-కాంతం-కనకం" చిత్రం చూడవలసిందే.


విశ్వేశ్వరరావు తర్వాత షాట్‌కు లైటింగ్ ఎరేంజ్‌మెంట్స్ పర్యవేక్షిస్తుంటే.

ఓ అమ్మాయి మంగళగౌరి దగ్గరకు వచ్చి..ఈ చిత్రంలో మీ పేరు "కీర్తి" అని విన్నాను నిజమేనా అని అడిగింది.

ఆ మాటకు మంగళగౌరి నవ్వుతూ కీర్తి-కాంతం-కనకం చిత్రంపేరు. హీరోయిన్స్ పేర్లు మాత్రం కావు. మీరడిగిన ప్రశ్న చాలా మంది నన్ను అడుగుతున్నారు" అని చెప్పేసరికి.

'సారీ' అంటూ ఆ అమ్మాయి సెట్ బయటకు వెళ్ళిపోయింది.

ఇదివరకు ముగ్గురు హీరోయిన్స్ మీద పేర్లుపెట్టిన చిత్రాలు చాలా రావడం వలన చాలామంది



మంగళగౌరి, దర్శకుడు విశ్వేశ్వరరావు, ఛాయాగ్రాహకుడు మోహనకృష్ణ

# స్టూడియో సంచారం



ప్రతాప్‌పోతన "ఘరానా"లో నరాగాలు

"కీర్తి-కాంతం కనకం" అన్నవి హీరోయిన్స్ పేర్లు అని పొరపాటు పడుతున్నారేమో- అలా ఎవరయినా పొరపాటు పడితే... ఆ అభిప్రాయాన్ని మార్చుకోవలసిందే.

మంగళగౌరి, లలిత, ఏలేశ్వరం రంగా, నాగేంద్ర, రాళ్ళబండి కామేశ్వరరావు నటిస్తున్న విశ్వశాంతిమూవీస్‌వారి "కీర్తి-కాంతం కనకం" చిత్రానికి కథ-స్క్రీన్‌ప్లే దర్శకత్వం యు. విశ్వేశ్వరరావు నిర్వహిస్తున్నారు

## విజయలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్

వాహినీలో విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ చిత్రం షూటింగ్ జరుగుతోంది. ఫ్లోర్ బయట రాఘవరావుగారి అల్లుడు రాజా కూర్చొని ఉన్నాడు.

రామారావు అల్లుడు అంటే... ఏదేదో ఊహించుకోకండి... విజయలక్ష్మి ఆర్ట్‌పిక్చర్ చిత్రంలో యన్.టి.ఆర్ అల్లుడు పాత్రలో రాజా నటిస్తున్నారు. అదీ విషయం

"ఏమిటి ఫ్రీగా ఉన్నారు" అని రాజాను అడిగాను.

"నా షాట్ యింకా రెడీ అవలేదన్నారు. అందుకే కూర్చున్నాను" అన్నారు రాజా–

సెట్లో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ఉన్నారని తెలిసి ఏ సన్నివేశం తీస్తున్నారో చూద్దామని ఫ్లోర్‌లోకి వెళ్లాను.

దర్శకులు రాఘవేంద్రరావు, కెమెరామెన్ నవకాంత్‌కు సూచనలిస్తూ కనిపించారు.

## దొంగల బాస్

సత్యనారాయణ- గడ్డం పెట్టుకొని, గంభీరంగా దొంగలబాస్‌లా పోజ్‌యిస్తూ కూర్చున్నారు. అతనికి ఎదురుగా అల్లురామలింగయ్య నిలబడి ఉన్నారు.


షాట్ రెడీ ఏక్షన్ అనడం జరిగాయి. కెమెరా రన్ అవుతోంది

"ఎంత ఘోరం యిన్నాళ్ళు వాడిదగ్గర కుక్కలా పనిచేస్తుంటే నన్ను జైలుకు పంపాలనుకుంటాడా? వీడిని చేతబడిచేసి చంపెయ్య" అన్నాడు అల్లు

## చిత్రకారుడే దర్శకుడయితే?

చిత్రకారుడు, దర్శకుడు అయితే అతని చిత్రంలో కళాత్మక విలువలు చూపించే పెక్కు దృశ్యాలు ఎక్కువగా వుంటాయన్న సంగతి మన దర్శకుడు చిత్రకారుడైన బాపు సమర్పించిన కొన్ని చిత్రాలు చూసి తెలుసుకున్నాము.

అలాగే 'సత్యజిత్ రే' చిత్రాలు గొప్పవిగా వుండటానికి కారణం బహుశా అతడు చిత్రకారుడవడం వల్లనేమోనని అనిపిస్తుంది. రే సమర్పించిన పెయింటింగ్స్, స్కెచెస్‌లో ఇంటర్‌నేషనల్ ఆర్ట్ గాలరీలకు సెలక్టు అయినవీ, బహుమతులు పొందినవి చాలావున్నాయి. హాలీవుడ్‌లో 'యాంథోనీక్విన్' - గన్స్ ఆఫ్ నవరోన్ నిర్మాత చిత్ర దర్శకుడు నటుడే కాకుండా గొప్ప చిత్రకారుడు కూడా.



# స్టూడియో సంచారం

ఆ మాటలు విన్న సత్యనారాయణ "చేతబడికాక, మరో పద్ధతి చెపుతాను. అదిచేస్తే వాడికి పోవు— నీకు బ్రహ్మాండమైన బ్రతుకూ వస్తుంది" అన్నాడు

"బ్రహ్మాండమైన బ్రతుకా" ఆశ్చర్యపోయాడు అల్లు.

## రెండు లక్షలు

"అవునయ్యా చేతిలోకి రెండు లక్షలొస్తే బ్రహ్మాండంగా బ్రతకొచ్చయ్యా నువ్వు" అన్నారు సత్యనారాయణ అల్లురామలింగయ్య మొఖంలోని భావాలను గమనిస్తూ.

"అయ్యో బాబోయ్ రెండు లక్షలు రావాలే కానీ నా కూతురి పెళ్ళి బ్రహ్మాండంగా చేసేసి, నేను కాఫీ హోటలు పెట్టేసి, కిళ్ళీ కొట్టు పెట్టేసి, పనివాళ్ళను పెట్టేసి కాలుమీద కాలువేసుకొని దర్జాగా బ్రతికేయనటండీ!"

అయితే ఆ డబ్బు నేనిస్తాను. నువ్వు చెయ్యవలసిన పనేమిటో చెపుతాను"— అన్నారు సత్యనారాయణ.

"కట్" అన్నారు రాఘవేంద్రరావు.

షాట్ ఓకే అయింది. సత్యనారాయణ సీట్లో నుంచి లేవబోతుంటే.

"షాట్ అయిపోయిందిగా" అన్నారు సత్యనారాయణ.

"మీరు సహజనటులు కదా- నిజంగా రెండు లక్షలు యిస్తారని అనుకుంటున్నాను" అన్నారు అమాయకత్వాన్ని నటిస్తూ అల్లు.

మీరు నాకంటె సహజనటులు కదా! తర్వాత షాట్‌లో నేను చెప్పినట్లుగా చేస్తే రెండు లక్షలు నిజంగా యిస్తాను.

"ఓ అదెంతపని. తర్వాత షాట్‌లో నువ్వేమి చెపుతావో నాకు తెలియదనుకుంటున్నావా" అన్నారు గంభీరంగా ఫోజు పెడుతూ

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై టి.త్రివిక్రమరావు నిర్మిస్తున్న భారీ వర్ణ చిత్రంలో యన్.టి.ఆర్. ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

శ్రీదేవి, శారద, జయంతి, సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రాజ్యలక్ష్మి, ముచ్చెర్ల అరుణ, సుభాషిణి, శ్రీధర్, రాజా, నాగేష్ యితర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

కెమెరా : కె. యస్. ప్రకాష్; సంగీతం - చక్రవర్తి; మాటలు- సత్యానంద్; కూర్పు - కోటగిరి వెంకటేశ్వరరావు; నృత్యం: సలీం నిర్వహిస్తున్నారు.

—విజయ్

* * *



జ్యోతి, విజ్జిబాబు 'మల్లెపందిరి'


జయప్రద
'నివురుగప్పిన నిప్పు'

# ఈవారం



## ఆనందం

'కల్లుక్కుల ఈరం' చిత్రంలో కథానాయిక వేషంకోసం సుమారు మూడువందల ఫోటోల వరకు చూశారట దర్శకుడు భారతీరాజా గారు.

మానాన్నగారి మిత్రులు అంబి గారు భారతీరాజాగారికి పరిచయం వుండడంతో నా ఫోటోలను దర్శకుడికి చూపెట్టగానే నాకు వెంటనే మేకప్ టెస్ట్ చేయించారు. ఫలితం సంతృప్తికరంగా వుండడంతో కల్లుక్కుల్ ఈరం చిత్రంలో నన్ను కథానాయికగా ఎన్నిక చేసారు. కథానాయికగా అవకాశం రావడం నాకు చాలా ఆనందం కల్గించిన సంఘటన. ❋



## ఆశ్చర్యం

నా తొమ్మిదోఏట నటనంటే ఏమిటో తెలియని వయస్సులో ఓ రోజు ప్రొద్దున్నే నిర్మాత దర్శకుడు కె. యస్. రెడ్డిగారు మా యింటికి వచ్చి తుఫాన్ మెయిల్ చిత్రంలో చిన్నప్పటి మంజులగా నటించాలని చెప్పారు.

నటన గురించే నాకేం తెలియదని చెప్పినా వినకుండా నన్ను అరుణాచలం స్టూడియోకి తీసుకు వెళ్ళి మేకప్ వేయించి నాతో యాక్ట్ చేయించారు. ఆ సంఘటన గుర్తుకువస్తే యిప్పటికీ నాకు ఆశ్చర్యమేస్తుంది. ❋

## నేను ప్రేమించే నా ఉంగరం

—మాధవి

మా అమ్మగారు యిచ్చిన అయిదురాళ్ళ ఉంగరంమీద నాకు కొండంత నమ్మకం. అది నా చేతిలో వున్నంతవరకూ నాకంతా మంచే జరుగుతుందని భావిస్తాను.

సినిమాల్లోనూ ఆ ఉంగరం నాచేతికే వుంటుంది. ఈ ఉంగరం గురించి చాలామంది అభిమానులు నాకు ఉత్తరాలు వ్రాస్తుంటారు "ప్రతి సినిమాలోనూ కనిపించే ఆ ఉంగరం అంటే మీకిష్టమా" అని.



అంత తీవ్రంగా లవ్ చేస్తున్న ఆ ఉంగరం ఎక్కడో పడిపోతే నా కెలావుంటుందో మీరే ఊహించండి!

"హణబలవా. జనబలవా?" (ధనానికి శక్తి ఎక్కువా జనానికి శక్తి ఎక్కువా?) అనే కన్నడ పిక్చర్ షూటింగ్. అందులో పొలాల్లో పనిచేసే సన్నివేశం ఒకటి వుంది.

మోకాలి బురదనీటిలో దిగాలి. పొలంలోవున్న బురదనంతా ఒకళ్ళమీద ఒకరు జల్లుకునేటట్లు సీన్.

ఆ చిత్రంలో శంకర్‌నాగ్ నటించారు. డైరెక్టర్ రెడీ అనగానే షాట్ ఆరంభమయింది. చేతుల్నిండా బురద తీసుకుని విసరడం మొదలెట్టాను. అంతే హఠాత్తుగా నా ప్రేలికున్న

# విజయశాంతి క్లోజప్

## ఆందోళన

దుక్కిపాటి మధుసూధనరావు గారు బాపు దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రంలో నటించేందుకు హైదరాబాద్ వెళ్ళినపుడు సారథి స్టుడియోలో వున్నాను.

ఫిబ్రవరి 22 రాత్రి భోజనం చేసిన తర్వాత నాకు వాంతులు మొదలయ్యాయి. వెంటనే స్టుడియోవాళ్ళు నన్ను ప్రైవేట్ నర్సింగ్‌హోమ్ తీసుకెళ్ళి మందు లిప్పించారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులయ్యాయని డాక్టర్ చెప్పాడు. పాయిజన్ అనగానే నాకు ఎంతో ఆందోళన కలిగింది. ❋





## భయం

నటిగా నా మొదటి చిత్రం కిలాడీ కృష్ణుడు. అందులో హీరో కృష్ణగారు. నటిగా నా మొదటి చిత్రం యిదే కనుక దీని విజయం పైనే నా కెరీర్ ఆధారపడి వుంటుంది. చిత్రం బాగా ఆడుతుందో ఆడదో అని ఒకటే భయపడేదాన్ని. కాని నేను భయపడ్డట్లు కాకుండా చిత్రం విజయవంతమైంది. దాంతో నాకు ఎంతో ధైర్యం వచ్చింది. ❋

## బాధ

వంశగౌరవం చిత్రానికిగాను ఓ పాటను సాతనూర్ డామ్‌వద్ద పిక్చరైజ్ చేసుకుని కారులో వస్తున్నాం. వస్తున్నకారు మధ్యలో చెడిపోయింది. అప్పటికే ఎంతో రాత్రయింది. కారు బాగుపడే లక్షణాలేవీ కన్పించడంలేదు.

తెల్లవారితే తమిళ సినిమా షూటింగ్‌లో పాల్గొనాలి. రాత్రి సుమారు రెండున్నర గంటలపుడు ఎవరో కారులో ఆ దోవన వస్తున్నారు. మేము కారాపగానే మా పరిస్థితి అర్థం చేసుకొని లిఫ్ట్ యిచ్చారు.

మొత్తానికి తెల్లవారి ఐదు గంటలకు మద్రాసు చేరుకొని తమిళ షూటింగ్‌లో పాల్గొన్నాను. యిపుడిపుడే కథానాయికగా పైకి వస్తున్న నేను సమయానికి సెట్స్‌కు రాకుంటే చెడ్డపేరు వస్తుందని అపుడు ఎంతో బాధపడ్డాను. —వెంకటరావు

ఫొటోలు : మధు ఫొటో స్టుడియో

❋ ❋ ❋



ఉంగరం జారి, బురదలో పడి, మాయమయింది. ఏం చెయ్యను! షాట్ మధ్యలో ఉంగరం కోసం వెతకలేను.

"పోయింది. నా లక్కీ ఉంగరం పోయింది" అని తీర్మానించుకున్నాను. నాలో దుఃఖం ఉబుకుతుంది. లోలోన బాధపడుతూ నటించాను.

డైరెక్టర్ "ఓ.కే. కట్" అనగానే భోరున ఏడ్చేశాను.

"ఏమయింది? ఏమయింది?" అంటూ పరుగున వచ్చి అడిగారు.

సంగతి చెప్పగానే, అందరూ ఉంగరంకోసం బురదలో గాలించడం మొదలెట్టారు.

"ఇదిగో!" అంటూ ఒక తోటి నటి, నా ఉంగరాన్ని కనిపెట్టింది.

ఆ ఉంగరమే మరొక షూటింగ్ జరుగుతున్నప్పుడు, బీచ్‌లో జారిపోయింది. అది 'అమావాస్య చంద్రుడు' చిత్రం



చటుక్కుమని కమలహాసన్ కిందకి వంగి, ఉంగరాన్ని పట్టుకున్నారు. లేకుంటే సముద్రంలో కలిసిపోయేదే!

కమలహాసన్ గారు! ఆ సంఘటన జ్ఞాపకానికి వచ్చి, మనస్సులోనే నవ్వుకున్నాను.

"చాలా థ్యాంక్స్ కమల్ గారూ! చాలాచాలా థ్యాంక్స్!" అన్నారు. వాట్ ఎల్స్ ఐ కెన్ డూ!

— ఎల్యూ నారాయణరావ్ ❋


శ్రీదేవి, దాసరి, జయప్రద
'కృష్ణార్జునులు' సెట్లో



# నా చిత్రాన్ని సెన్సార్ చెయ్యటం లేదు ఉరితీస్తున్నారు

## — మాదాల రంగారావు

మార్చి ఒకటిన ఆదివారం బాదరాగా ఓ ప్రెస్‌మీట్ ఉడ్‌లాండ్స్ హోటల్‌లో ఏర్పాటు చేశారు కథకుడు, నిర్మాత, నటుడు శ్రీ మాదాల రంగారావు.

మహాత్మగాంధి పుట్టిన రోజు నాడు 'విప్లవశంఖం' నిర్మాణం ప్రారంభం చేసి, దానిని 'రిపబ్లిక్ డే' నాడు విడుదల చేస్తానని యింతకుముందు మాదాల రంగారావు ప్రకటించిన విషయం పాఠకులందరికీ తెలిసిందే మరి ఆ చిత్రం నేటివరకూ విడుదల కాకపోవడానికి కారణం ప్రేక్షకులకు ఎలా తెలియిదో! అలానే ఆ చిత్ర నిర్మాతలకు కూడా తెలియదు.

### జవాబు లేదు

"యువతరం పతాకం క్రింద నిర్మించిన 'విప్లవశంఖం' చిత్రం పూర్తయిన తర్వాత, డిసెంబర్ 24న మద్రాసు సెన్సార్ కార్యాలయానికి సర్టిఫికేట్ కోసం ప్రింట్‌ని పంపించాం. ఎగ్జామినింగ్ కమిటి ఆచిత్రాన్ని చూసి. జవాబు యివ్వకుండా రివైజింగ్ కమిటీకి రెకమెండ్ చేశారు. రివైజింగ్ కమిటికి ఆ చిత్రాన్ని చూపించాము. తర్వాత సబ్ కమిటి వాళ్ళకూ చూపించాము మూడుసార్లు ఆ సినిమాను చూసి, మాకేవిధమైన జవాబు యివ్వలేదు సెన్సార్ వాళ్ళు. సబ్‌కమిటి డిస్కషన్ కోసం సెన్సార్ ఆఫీసుకు ప్రింట్ పట్టుకెళ్ళితే, సినిమా చూడకుండానే.

వాళ్ళు ఒక్క మాటయినా మాట్లాడక, ఫైలు బొంబాయిలో వుందని అన్నారు తర్వాత కొన్నాళ్ళకు 'విప్లవశంఖం' ప్రింట్‌ను ఢిల్లీకి పంపమన్నారు. వాళ్ళ కోరిక ప్రకారం ప్రింట్‌ని ఢిల్లీకి పంపించాం అయితే! ఆ తర్వాత ఏం జరిగిందో మాకు తెలియదు. ఇంతవరకూ మాకేవిధమైన సమాధానం రాలేను.

### మంచి చెప్పడం తప్పా?

ఈ చిత్రంలో హింస, సెక్స్, శాడిజం లేదు. సామాన్య మానవుడికి న్యాయం కలగాలని చెప్పాను అది తప్పా? సామాజిక చైతన్యం గల చిత్రాల్ని తీయడం తప్పా?

అసలు మా చిత్రాన్ని ఏం చేసారు? ఏం చేయాలనుకుంటున్నారో చెప్పండి. బాన్ చేశారా? చేస్తే చెప్పండి. అంతేగాని, యిలా మౌనంగా ఉండటంలో అర్ధం లేదు.

నేటి చట్టం సామాన్య మానవుడికి అందడం లేదు. అందుకే ఈ చిత్రంలో యిలాంటి డైలాగ్ వుంది. "ది లాయర్స్ ఆర్ లయర్స్, దిస్ ఈజ్ ఎ ప్రాస్టిట్యూట్ హౌస్; హియర్ జస్టిస్ ఈజ్ సోల్డ్ అవుట్ బై మనీ"

ఇంతికాలం ఎంతో ఓర్పుతో, సహనంతో ఎదురు చూశాను. ఇంతివరకూ మాకు అధికారపూర్వకంగా సెన్సార్ కార్యాలయం నుండి గాని, ప్రభుత్వం నుండి ఎటువంటి [illegible]తో, నేనొక నిర్ణయా[illegible].

### ఆమరణ నిరాహారదీక్ష

ఈ దోపిడి సెన్సార్ విధానంలో మార్పు రావడం కోసం నేను మద్రాసు సెన్సార్ కార్యాలయం ముందు "ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభిస్తున్నాను! ప్రజా విప్లవాన్ని ఎవరూ ఆపలేరు అంటూ మా[illegible] రంగారావు తన ప్రసంగాన్ని ముగించారు.

—ఎల్యూ నారాయణరావ్

❋ ❋ ❋

# విదేశీ విచిత్రం

## భార్యకు భయపడే జేమ్స్‌బాండ్



జేమ్స్‌బాండ్ పాత్రధారి, ఆ పాత్ర నైజం ప్రకారం ప్రతీ సినిమాలో అందమయిన హీరోయిన్లతో ప్రేమ సల్లాపాలు జరిపాలి.

అయిదు 007 చిత్రాల్లో హీరోగా నటించిన రోజర్‌మూర్ ఇటాలియన్ భార్య లూసియా ఆ చిత్రాల నిర్మాణం అయ్యేదాకా సదా తన భర్తతోనే వుంటుంది సెట్‌మీద. కారణం ఆమెకి విపరీతమయిన అసూయ

తన హీరోయిన్లతో ఆయన ఎక్కడ ఓవర్ ఏక్ట్‌చేసి శృంగారం జుర్రుకుంటాడోననే భయం లూసియాకు.

"ఓ మొగాడిని అందమయిన అమ్మాయిల మధ్య వంటరిగా వదిలితే టెంప్ట్ అయే అవకాశం ఎప్పుడూ వుంటుంది. నాకిష్టం లేనిది జరుగుతుందని అనిపిస్తే నా భర్తని కోప్పడను. ఆ హీరోయిన్ పాత్రధారితోనే జగడం వేసుకుంటాను" అంటుంది నలభై మూడేళ్ళ లూసియా. ఆమె 23వ ఏట రోజర్ ఆమెతో ప్రేమలోపడి, 1969లో వివాహం చేసుకున్నాడు. రోజర్‌మూర్ వయసు 52; ముగ్గురు పిల్లలు కూడా వున్నారు. ప్రస్తుతం 'ఫర్ యువర్ ఐస్ ఓన్లీ' లో నటిస్తున్నాడు.

—సత్యాదేవి

❋

## న్యూస్‌రీల్

# ప్రేమాభిషేకం స్వర్ణోత్సవం

తెలుగు చలన చిత్ర రంగంలో ప్రేమాభిషేకం ఊపిన ఊపు మరో చిత్రం చెయ్యలేదంటే అతిశయోక్తికాదు. ఎక్కడికి వెళ్ళినా ప్రేమాభిషేకం గురించినవార్తలే, ఏ కాఫీ హోటళ్ళకు వెళ్ళినా "ప్రేమాభిషేకం ప్రేమకు పట్టాభిషేకం...ఆగదు.. ఆగదు..." వంటి పాటలే ఆగకుండా వినిపిస్తాయి

ఇంత సంచలనం సృష్టించిన ఈ చిత్రం స్వర్ణోత్సవ పండుగ ఫిబ్రవరి 28న హోటల్ ఫ్లూ లాండ్స్‌లో జరిగాయి

సాయంత్రం ఆరున్నర గంటలకు సభ ప్రారంభమైంది. జగ్గయ్యగారు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

నాగేశ్వరరావు వేదికమీదకి వస్తుంటే అభిమానుల చప్పట్లు ఉరుములై తలపించాయి. ఎవర్ గ్రీన్ హీరో జిందాబాద్ ! వినాదాలు వినిపించాయి.

శ్రీమతి సుశీల ప్రార్థనతో సభ ప్రారంభమై సభాధ్యక్షుడు శ్రీ డి.వి.యస్ రాజుగారు మాట్లాడుతూ "నలభై సంవత్సరాలుగా ఎవర్‌గ్రీన్ హీరోగా శ్రీ అక్కినేని చలనచిత్ర రంగంలో వెలుగుతున్నారంటే అది ఆయన ప్రతిభకు తార్కాణం... ఇంత గొప్ప నటుడ్ని మనం పొందగలిగినందుకు మనమెంతో గర్వించాలి" అన్నారు.

నాటి చైల్డ్ ఆర్టిస్టు నేటి సెన్సేషనల్ ఆర్టిస్టు అయిన శ్రీ దేవి చిత్రంలో అద్భుతంగా నటించిందని అభినందించారు శ్రీ డి. వి. యస్. రాజు

అటు తర్వాత ఛీఫ్ గెస్ట్ జితేంద్ర మెమెంటోస్‌ని శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ, శ్రీ అక్కినేని, శ్రీ దాసరి. కుమారి శ్రీదేవి, మురళీమోహన్, జయసుధ, మోహన్ బాబు, గుమ్మడి, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, నిర్మల, పుష్పలత, మాడా, ఈశ్వరరావు, రాజా, చక్రవర్తి, శ్రీమతి సుశీల మొదలగువారికి బహూకరించారు.

ఎస్. ఇ. ఎ. రికార్డ్ యాజమాన్యంవారు గోల్డెన్ డిస్క్‌ని జితేంద్రద్వారా నిర్మాత వెంకట్ అక్కినేనికి, దాసరికి, చక్రవర్తికి, సుశీలకు బహూకరించారు.

గుమ్మడి మాట్లాడుతూ "ఇంతకు పూర్వం హైదరాబాద్‌లో నన్ను ఆకర్షించేవి సాలార్ జంగ్ మ్యూజియం, సారధి స్టూడియో, సి. నారాయణరెడ్డి కవితాగానం. నేడు నన్ను ఆకర్షించేది మరొకటి వుంది. అది అన్నపూర్ణ స్టూడియో" అన్నారు.

అక్కినేని మాట్లాడుతూ "ఈ చిత్రం గురించి నేనేమీ ఎక్కువగా చెప్పలేను. ఎందుకంటే మా పెద్దబాబు ఈ చిత్రాన్ని నిర్మించాడు. నా శ్రీమతి సమర్పించింది షూటింగ్ జరిగింది అన్నపూర్ణ స్టూడియోలో. పంపిణీదారులు కూడా అన్నపూర్ణా ఫిలిమ్స్ ఇలా అంతా మావాళ్ళు కాబట్టి ఏంచెప్పమంటారు

'చించేస్తాం ! పోటీ చేస్తాం' అని చెప్పుకోవడం బుద్ధిమంతుల లక్షణంకాదు. కానీ అదే చేస్తున్నాం. కాబట్టి చెప్పుకోక తప్పడంలేదు, మేము చెప్పుకోకపోయినా అందరూ చెప్పడంలో, చెప్పుకోవడంలో తప్పులేదు.

నా జీవితంలో ఇది చాలాచాలా పెద్ద పండుగ. దీని తర్వాత నటించకపోయినా ఫర్వాలేదనిపిస్తోంది. అయినా తప్పుకుని మాత్రం చేసేది ఏముంది ?

నా కుటుంబ సభ్యుల్లో ముఖ్యుడు శ్రీ దాసరి నారాయణ రావు. ఈ చిత్రం ప్రారంభం ముందు ఓ కోటి రూపాయలు వసూలు చేస్తుందని అన్నారు ఆయన. కాని, నేడీ చిత్రం వసూళ్ళు రెండు కోట్ల రూపాయలు దాటింది, అంటూ శ్రీఅక్కినేని ఈ చిత్రంలో నటించిన అందర్నీ అభినందించారు.

తర్వాత దర్శకుడు శ్రీ దాసరి మాట్లాడుతూ "నా పిక్చర్స్ అన్నింటికన్నా ఇది గొప్పచిత్రం అనుకున్నానుగాని. 50 ఏళ్ళ చరిత్రలో యింత సంచలనాన్ని సృష్టిస్తుందని మాత్రం అనుకోలేదు




'ప్రేమాభిషేకం' స్వర్ణోత్సవంలో వేదిక నలంకరించిన నటీనటులు.

పిక్చర్ హిట్‌కి కారణం ఒకదర్శకుడే అనుకుంటే, అలా అనుకున్నవారిని ఫూల్ అని అంటాను నేను. ఇది సమిష్టికృషి అంటూ తను తొలుత మద్రాసుకు వచ్చినపుడు పడ్డ కష్టాల్ని జ్ఞాపకానికి తెచ్చుకుని అప్పుడు శ్రీపాలగుమ్మి పద్మరాజు ఎలా సహాయంచేసిందీ తనకి దర్శకుడిగా అవకాశం యిచ్చిన శ్రీ కె. రాఘవగార్ని స్మరించి వాళ్ళందరికీ కృతజ్ఞతాంజలి ఘటించారు.

# ఊరంతా సంక్రాంతి

నటరత్న ఎన్. టి. రామా
క్లాప్ ఇవ్వగా-కృష్ణంరాజు
రా స్విచ్ఆన్ చేయడంతో
నటసామ్రాట్ అక్కినేని
శేఖర కృష్ణలపై దర్శకులు
దాసరి నారాయణరావు తొలిషాట్
చిత్రీకరించడంతో కోటగిరిఫిలింస్
"ఊరంతా సంక్రాంతి" చిత్రం
ప్రారంభం అయింది.

అక్కినేని-కృష్ణ - జయసుధ-శ్రీదేవి అందరూ ఎంతో హుషారుగా నటిస్తుంటే.

"సంబరాల సంక్రాంతి
ఊరంతా పిలిచింది"

అన్నపాటను సలీం నృత్య

ప్రభ 'పగబట్టిన సింహం'





'కలహాలకాపురం' సెట్‌లో సరిత, చంద్రమోహన్, దర్శకుడు వాసు.

దర్శకత్వంలో దర్శకులు దాసరి నారాయణరావు చిత్రీకరించడంలో చాలా బిజీగా ఉన్నారు.

హీరో—హీరోయిన్స్‌తోపాటు దాదాపు ఏభై మంది డాన్సర్స్ పాల్గొన్న ఈపాటవిన్నవారందరూ చాలా బాగుందంటున్నారు.

దాసరి నారాయణరావు కథ-స్క్రీన్‌ప్లే-మాటలు-పాటలు-దర్శకత్వం నిర్వహిస్తున్న ఈ చిత్రానికి సంగీతం ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం-కెమేరా వి. ఎస్. ఆర్. స్వామి, కళ భాస్కరరాజు సమకూరుస్తున్నారు.

అక్కినేని, జయసుధ, కృష్ణ, శ్రీదేవిలతోపాటు సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లు రామలింగయ్య, రాజసులోచన రమాప్రభ, నిర్మల, నాగేశ్ నటించే ఈచిత్రం మొదటి షెడ్యూలు పూర్తయింది.

# కలహాల కాపురం

విజయమాధవీ సినీ ఎంటర్‌ప్రైజెస్ పతాకంపై చంద్రమోహన్, సరిత నాయకా నాయికలుగా నిర్మిస్తోన్న చిత్రానికి "అమ్మడు అలిగింది" అని పేరు పెట్టినట్లుగా పాఠకులకు తెలియపర్చాం.

కానీ యిప్పుడు ఆ చిత్రానికి "కలహాలకాపురం" అన్న పేరును ఖాయం చేసినట్లుగా నిర్మాత వద్దే కిశోర్ తెలియపర్చారు

కె. వాసు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి సంగీతం: జె. వి. రాఘవులు, రచన: సత్యానంద్, కెమెరా: ఎస్. నవకాంత్.

# వేంలో జగ్గు

కృష్ణంరాజు జగ్గుగా నటిస్తున్న దేవికమల్ మూవీస్‌వారి జగ్గు చిత్రం యిటీవల లలిత మహల్ ప్యాలస్‌లో జరిగిన షెడ్యూలుతో సగానికిపైగా పూర్తయింది.

మార్చిలో జరిగే మూడవ షెడ్యూలుతో షూటింగ్ పూర్తి అవుతుందని ఏప్రిల్‌లో చిత్రం విడుదల చేస్తామని నిర్మాత శేఖర్ బాబు తెలియపరిచారు.

కృష్ణంరాజు, జయసుధ, సత్యనారాయణ, గిరిబాబు, అల్లురామలింగయ్య, రాజబాబు, సాక్షి రంగారావు, ముక్కామల, [illegible] రాజు, ఆనందమోహన్, గిరి,

రోహిణి, శ్రీలక్ష్మి, పండరీబాయి, రాధాకుమారి నటిస్తున్నారు

మాటలు: సత్యానంద్, సంగీతం: చక్రవర్తి, ఛాయ: యస్. గోపాల్‌రెడ్డి, కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: పి. చంద్రశేఖర రెడ్డి, నిర్మాత: కె. సి. శేఖర్ బాబు, పంపిణీదారులు: ఆంధ్ర, సాయికృష్ణ - నైజాం, శ్రీసాయి కృష్ణ

## రామకృష్ణ పరమహంస

ప్రజా దర్శకుడు దాసరి నారాయణరావు తారకప్రభు ఫిలింస్ పతాకంపై నిర్మించే "రామకృష్ణ పరమహంస" చిత్రం 1983 లో ప్రారంభం అవుతుంది.

ఈ చిత్రంలో రామకృష్ణ పరమహంసగా అక్కినేని నాగేశ్వరరావు నటిస్తారని దర్శకుడు దాసరి తెలియచేసారు.




కాకినాడ లయన్స్ క్లబ్‌వారు డా॥ అక్కినేనిని సన్మానించిన సందర్భంలో మాట్లాడుతున్న జేసుదాసు



సీమ, రవీంద్రన్ 'సింహంతో చెలగాటం'

## సింహంతో చెలగాటం

ప్రేమ్ నజీర్, జయమాలిని, సీమ, రవీంద్ర నటించిన "సింహంతో చెలగాటం" నిర్మాణం పూర్తికావస్తోంది.

చంద్రశేఖర్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. యం. నాయుడు, పి.యస్. రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రచన: వీటూరి, దర్శకత్వం: జోషి.

## టింగు రంగడు రెండవ షెడ్యూలు

అనిల్ ప్రొడక్షన్స్ పతాకంపై తాతినేని ప్రకాశరావు నిర్మిస్తున్న "టింగు రంగడు" చిత్రం రెండవ షెడ్యూలు మార్చి 12న ప్రారంభమైంది.

ఏప్రిల్ 22నుండి మే 5 వరకు జరిగే మూడవ షెడ్యూలుతో చిత్రం పూర్తి అవుతుంది.

చిరంజీవి, నూతన కథానాయిక రాణీపద్మిని, జగ్గయ్య, షావుకారు జానకి, నూతన్‌ప్రసాద్, నాగభూషణం నటిస్తున్నారు.

మాటలు: భీశెట్టి, పాటలు: వేటూరి, సంగీతం: చక్రవర్తి, కెమెరా: దేవరాజ్, కళ: కొండపనేని రామలింగేశ్వరరావు, ఎడిటింగ్: సత్యం, కోడైరెక్టర్: గూనా నాగేంద్రప్రసాద్,

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: టి. ఎల్ వి. ప్రసాద్, నిర్మాత తాతినేని ప్రకాశరావు.

## కృష్ణ-కృష్ణంరాజు కాంబినేషన్

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వైజయంతీ కంబైన్స్ పతాకంపై సి. అశ్వనీదత్ నిర్మించే చిత్రంలో కృష్ణ-కృష్ణంరాజు కథానాయకులుగా నటిస్తారు.

కృష్ణ సరసన శ్రీదేవి, కృష్ణంరాజు సరసన జయప్రద నాయికలుగా నటించే ఈ చిత్రం జులైలో ప్రారంభం అవుతుంది.


## నూరు రోజుల తన్నీర్-తన్నీర్

బాలచందర్ మాస్టర్ పీస్ 'తన్నీర్ తన్నీర్' ప్రజల్లోనూ, రాజకీయ నాయకుల్లోను ఎలాంటి సంచలనాన్ని సృష్టించిందో అందరికీ తెలుసు.

# న్యూస్‌రీల్

ఈ చిత్రం శతదినోత్సవ వేడుకలు మద్రాసు ఎ.వి.ఎం. రాజేశ్వరి కల్యాణ మండపంలో జరిగాయి.

మొదటగా బాలచందర్ మాట్లాడుతూ



ఎన్టీఆర్, రావు గోపాలరావు 'చండశాసనుడు' సెట్లో

రాజా మాట్లాడుతూ ఇలాంటి చిత్రాలు మరెన్నో ఆయన తీయాలని అన్నారు

"దేశంలో కన్నీరు ఎక్కువై, తన్నీరు (నీళ్ళు) తక్కువయి నందువల్ల, ఈ చిత్రానికి 'తన్నీర్ తన్నీర్' అని పేరు పెట్టారు కాబోలని" అన్నారు శ్రీ రజనీకాంత్

"మేధావులనుండి పామరుల వరకు మెచ్చిన చిత్రం ఇది. ఇందులో నేను నటించలేనందుకు బాధపడుతున్నానని అన్నారు శ్రీ కమలహాసన్.

చిత్రంలో నటించిన నటీనటులకు, టెక్నీషియన్స్‌కు షీల్డ్సు బహూకరించారు.

హాట్సాఫ్ టు ది గ్రేట్ బాలచందర్.

—ఎల్యా నారాయణరావ్

[illegible]

***



'తన్నీర్ తన్నీర్' శతదినోత్సవంలో బాలచందర్, సరిత

నా జీవిత లక్ష్యాలు రెండే. ఒకటి 'తన్నీర్ తన్నీర్' నాటకాన్ని సినిమాగా తియ్యడం అది పూర్తయింది. ఆశించిన విజయం లభించింది. ఇక రెండవది శ్రీ సుబ్రహ్మణ్య భారతి జీవిత కథను చిత్రంగా తియ్యడం అన్నారు బాలచందర్ సభికుల కరతాళధ్వనులమధ్య.

శ్రీ యు. విశ్వేశ్వర్రావ్ మాట్లాడుతూ ఇలాంటి చిత్రాన్ని నిర్మించడానికి నిర్మాతలకు, దర్శకత్వం వహించడానికి 'గట్స్' వుండాలి ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకుల్ని నేను అభినందిస్తున్నాను. అన్నారు.

"నేను గ్రామాల్ని అందంగా తెరమీద చూపించాను కానీ బాలచందర్ గారు అర్థవంతంగా చూపించారు" అంటూ శ్రీ భారతి



# ధర్మవడ్డీ!

ఆ వూరికి ప్రభుత్వ వాహనాలతో బకాయిలు వసూలు చేయటానికి మందీ మార్బలంతో వచ్చారు ఆర్. డి. ఓ. తదితర సిబ్బంది ఆ వూరి సర్పంచ్ ఆర్. డి. ఓ. ని శాంతపర్చి ఇంటికి తీసుకెళ్ళాడు.

ఓ వ్యక్తి అక్కడికి వచ్చి సర్పంచ్‌ని వడ్డీ ఇవ్వమని నానా మాటలన్నాడు—అతని పిచ్చి చేష్టలకి సర్పంచ్ కూడా తల ఆడించి అతను చెప్పినట్టే చేశాడు. అతను వెళ్ళిన తరువాత ఆర్. డి. ఓ. సర్పంచ్‌ని అసలు విషయం అడిగాడు.



అతని పేరు సూరయ్య. వూళ్ళో అంతా షావుకారు సూరయ్య అంటారు. వ్యవసాయం చేద్దామని దేశాన్నుండి ఇక్కడికి వచ్చి అనుకోని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారం చేయాల్సి వచ్చింది. మొదట తన డబ్బు నలుగురికి ఉపయోగపడుతుంది అనుకున్నాడు— కాని రాను రాను డబ్బుమీద వ్యామోహం పెరిగి సిగ్గు, లజ్జ వదలేసి వడ్డీ వసూలు చెయ్యడం మొదలు పెట్టాడు. జనం అతనిమీద ఈర్ష్యా ద్వేషాలు పెంచుకున్నారు

ఈ వడ్డీలు వసూలుచేసే విషయంలో భార్య (అన్నపూర్ణ) వారిస్తున్నా పెడచెవిన పెట్టేవాడు. తన వలన పైకివచ్చిన తోటి వ్యాపారస్తుని కొడుక్కి తన కూతురు రాధ (కృష్ణవేణి) నిచ్చి పెళ్ళి చేద్దామనుకున్నాడు. నిశ్చితార్థంపుచ్చుకున్నారు.

శాంతమీద వడ్డీ వసూలుచేసిన సూరయ్య వ్యాపారంమీద దెబ్బ తీసాడు. చంద్రయ్య (నూతన్ ప్రసాద్) డబ్బు ఎగ్గొట్టాడు. తన మనుష్యులచేత కొట్టించాడు. ఈ విషయం వూరంతా పొక్కి చిన్న పిల్లలతోసహా చులకనై పోయాడు. వడ్డీలు వసూలు కావడంలేదు. తనద్వారా ఇతరుల డబ్బు వడ్డీలకి తిప్పుకుందేవాడు. ఇదే సమయంలో వాళ్ళందరూ





కొత్త సినిమా

డబ్బుకావాలని పట్టుపట్టారు. ఎవరిష్టం వచ్చిన విధంగా వారు ఆస్తి సొంతం చేసుకున్నారు.


గోరుచుట్టుమీద రోకలి పోటులా కూతురు పెళ్ళి ఆగిపోయింది. ఆస్తిలేదని తెలిసి ఈ సంబంధం వద్దన్నారు పెళ్ళికొడుకు తరఫువాళ్ళు. భర్త పరిస్థితి కూతురు పరిస్థితి తెలిసిన భార్య ఆత్మహత్య చేసుకుంది.


మేనల్లుడు చంద్రూ (సాయిచంద్) ఈ పరిస్థితికి కారకుడయిన చంద్రయ్య మీద తిరగబడతాడు. అసలు విషయం చెబుతాడు. సమ్మక్క, చంద్రూ, చంద్రయ్య ఇంకా ఊరి పెద్దలు కలిసి రాధ పెళ్ళి జరిపిస్తారు.

అంత హుందాగా బ్రతికిన సూరయ్య కుటుంబం బజారు పాలైయింది. కూతురు ఉన్నా లేనట్టుగానే అయింది సూరయ్య పిచ్చివాడై బజార్లు పట్టుకు తిరుగుతున్నాడు. ఎవరైనా బతిమాలి అన్నం పెడితే తింటాడు లేకపోతే అదీలేదు. అంతపెద్ద షావుకారు వడ్డీలు, బకాయిలు వసూళ మీద వ్యామోహంలోపడి భార్య బిడ్డలు మొత్తంమై ఎంత హీనస్థితికివచ్చాడో చూస్తుంటే చాలబాధగా ఉంది అన్నారే కాని దీనికి తరుణోపాయం ఏమిటి? అన్నవారులేరు. మరి ఇటువంటి స్థితిలో సూరయ్యకి దారేమిటి? ఇదీ కథ!

రూప చిత్ర కళా మందిర్ బేనర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి కథ: త్రిపురనేని గోపీచంద్,

నిర్మాతలు: పి. వి. రమణయ్య, అడుసుమిల్లి నాగేంద్రప్రసాద్, డైరెక్టర్: కె. బి. తిలక్





జగ్గయ్య, ప్రభ, నూతన్ ప్రసాద్, కృష్ణవేణి, సాయిచంద్, అన్నపూర్ణ, సుధాకర్, కోకా రాఘవరావు, పింగళి చలం, అప్పలస్వామి, పాండు. ✻ ✻

కొత్త సినిమా

# సరికొత్త సినిమా పజిల్

**సినిమాపత్రిక** **సినిమాపత్రిక**

# బహుమతి రు. 500

సినిమాలపై అభిరుచిని పెంపొందించడానికి 'సినిమా పత్రిక' పాఠకులకు ఒక సరికొత్త 'సినిమా పజిల్'ను ప్రవేశపెడుతున్నాము.

ప్రతి పాఠకుడూ ప్రేక్షకుడేగనక సంభాషణలు,పాటలు గుర్తుపెట్టుకుంటే ఈ పజిల్‌ను పూర్తి చెయ్యడం చాలాసులభం.

ఈ క్రింద కొన్ని మాటలు ఇచ్చాము. ఈ మాటలు విడుదలైన చిత్రాలకు సంబంధించినవై వుంటాయి. ఈ మాటలు ఏ చిత్రంలోవి? ఎవరన్నారు? ఈ వివరాలు క్రిందగళ్ళలో పూర్తిచేసి పంపించాలి. పజిల్ పూర్తిచెయ్యడానికి మరింత సౌకర్యం కోసం సంభాషణలున్న చిత్రాల పేర్లు నటీనటుల పేర్లు క్రింద ఇచ్చాము. మీరు చెయ్యవలసిందల్లా— ఈ మాటలు ఏ చిత్రంలో ఎవరన్నారో ఎన్నిక చెయ్యడమే। ఆల్ కరెక్టుగా రాసినవారికి రు. 500 బహుమతి వుంటుంది. ఎక్కువమంది ఆల్‌కరెక్టుగావస్తే బహుమతి మొత్తాన్ని పంచుతాము.

కూపన్ తప్పనిసరిగా పంపించాలి. ఒక్కొక్కరు ఎన్ని కూపన్‌లైనా పంపించవచ్చు. పోస్టులో పోయిన వాటికి మేము బాధ్యులముకాము. గడువు తేదీదాటిన తర్వాత మా ఆఫీసుకువచ్చిన కూపన్‌లు అంగీకరించము. కూపన్ పెన్నుతో స్పష్టంగా పూర్తిచెయ్యాలి. కొట్టివేతలు తుడిపివేతలు వుండరాదు.

దక్కన్‌క్రానికల్ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్‌లో పనిచేస్తున్నవారు, వారికి సంబంధించినవారూ ఈ పజిల్ పూర్తి చెయ్యడానికి అనర్హులు.

బహుమతిపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. ఈ విషయంపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం వుండదు. ఈ పజిల్‌ను పాఠకులంతా సద్వినియోగం చేసుకోవాలని మనవి.

కవర్‌మీద ఎడిటర్, సినిమాపజిల్ 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాదు-500 003 అని తప్పకుండా రాయాలి.

ఎంట్రీ ఫీజు లేదు ఎన్నికూపన్‌లైనా పంపించవచ్చు

ఇక్కడ కత్తిరించండి

## సినిమా పజిల్ నెం. 5 కూపన్‌లు చేరడానికి ఆఖరు తేది మార్చి 25

| | ఏ చిత్రం ? | ఎవరన్నారు? |
| --- | --- | --- |
| 1. ప్లీజ్ కొంచెం లిఫ్టిస్తారా ? | | |
| 2. నేను మనిషిని మామూలు మనిషిని | | |
| 3. దున్నపోతు సచ్చినాడా. | | |
| 4. నా బిడ్డను నాకు దక్కించు. | | |
| 5. ఈ దేశంలో కల్తీలేనివి రెండేరెండు కళ్ళనీళ్ళు, తల్లిపాలు. | | |

(సినిమాలు— మధురస్వప్నం, కళ్యాణి, తల్లీకొడుకుల అనుబంధం, రాగదీపం, కిరాయిరౌడీలు)

(నటీనటులు— కృష్ణంరాజు, నిర్మల, రావుగోపాలరావు, నాగేశ్వరరావు, ఎన్టీఆర్)

పేరు.......................................................................

అడ్రసు.......................................................................

ఇక్కడ కత్తిరించండి

Edited and published by T. Chandrasekhar Reddy, on behalf of Deccan Chronicle from 36, Sarojini Devi Road, Secunderabad —3.
Printed at Shilpi Graphics Pvt. Ltd., Secunderabad — 500 003.


MONI..
జయమాలిని
రామారావు
శెట్టి
మహాదేవన్
మాడా
బాలసుబ్రమణ్యం
ప్రభాకరరెడ్డి
శోభన్
కృష్ణ
వాణిశ్రీ

ANDHRA BHOOMI CINEMA PATRIKA Regd. No: H/SD-89.




R. K. Library
3-4-603, Narayanguda
Hyd-29.

Printed at Shilpi Graphics (P) Ltd. Secunderabad. Phone 75675.